# ప్రజా తపన
prajathapana.com
News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 57 గురువారం 13 ఏప్రిల్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




## వేలాది కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**ప్రజాతపన , న్యూఢిల్లీ :**

ఈశాన్య రాష్ట్రాలు భౌగోళికంగా దూరం కావొచ్చు.. కానీ, నా మనస్సుకు మాత్రం దగ్గరే.. అంటూ గతంలో వ్యాఖ్యానించిన ప్రధాని మోడీ.. వారి ఆశలను సాకారం చేసేందుకు నడుంబిగించారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 14న (శుక్రవారం) అస్సాంలో పర్యటించనుండటం.. వేలాది కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనుండటం విశేషం.. ఈ పర్యటనలో ప్రధాని మోడీ దాదాపు రూ.14,300 కోట్లతో నిర్మించిన ఎయిమ్స్, మూడు మెడికల్ కాలేజీలతో సహా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో ఇతర ప్రాజెక్టులతో పాటు, పలాష్‌బరి ? సువల్‌కుచిని కలుపుతూ బ్రహ్మపుత్ర నదిపై వంతెనకు శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు రంగ్ ఘర్, శివసాగ సుందరీకరణ కార్యక్రమాన్ని కూడా మోదీ ప్రారంభిస్తారని పీఎంఓ ప్రకటనలో తెలిపింది. 10,000 మందికి పైగా ప్రదర్శకులు పాల్గొనే మెగా బిహు నృత్య కార్యక్రమంలో కూడా ప్రధాని మోడీ పాల్గొననున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాన మంత్రి మోడీ.. గౌహతిలోని ఎయిమ్స్ కు చేరుకుని, కొత్తగా నిర్మించిన క్యాంపస్‌ని పరిశీలిస్తారు. తదనంతరం జరిగే బహిరంగ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈసందర్భంగా ఎయిమ్స్ గౌహతి, మరో మూడు మెడికల్ కాలేజీలను జాతికి అంకితం చేస్తారు. అస్సాం అడ్వాన్స్‌డ్ హెల్త్ కేర్ ఇన్నోవేషన్ ఇన్‌స్టిట్యూట్ కి శంకుస్థాపన చేస్తారు. అర్హులైన లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డులను పంపిణీ చేయనున్నారు. అంతేకాకుండా 'ఆప్కే ద్వార్ ఆయుష్మాన్' ప్రచారాన్ని ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2:15 గంటలకు, గౌహతిలోని శ్రీమంత శంకర్‌దేవ్ కళాక్షేత్రలో జరిగే గౌహతి హైకోర్టు ప్లాటినం జూబ్లీ ఉత్సవాలకు ప్రధాన మంత్రి హాజరుకానున్నారు .సాయంత్రం, మోడీ గువాహటిలోని సరుసజై స్టేడియంకు చేరుకుంటారు.

(మిగతా 2లో)

## గహ్లోత్ జీ.. మీ చేతిలో రెండు లడ్డూలున్నాయ్

**అశోక్ గహ్లోట్‌పై నరేంద్ర మోదీ ప్రశంసలు**

**ప్రజాతపన , న్యూఢిల్లీ :**



అశోక్ గహ్లోట్‌కు ప్రధాని ప్రశంసలు,అది చాలా గొప్ప విషయం అంటూ కితాబు వందేభారత్ ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ అశోక్ గహ్లోట్‌పై ప్రశంసలు కురిపించారు.రాజస్థాన్‌లో తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను ప్రారంభించారు ప్రధాని మోదీ. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గహ్లోట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు మోదీ. సొంత పార్టీలో అంతర్గత విభేదాలున్నా, వాటిని పక్కన పెట్టి ఈ కార్యక్రమానికి హాజరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. వందేభారత్‌కు పచ్చజెండా ఊపిన ప్రధాని ఆ తరవాత కీలక ప్రసంగం చేశారు. ఈ క్రమంలోనే గహ్లోట్‌ను అభినందించారు. గహ్లోట్ డిమాండ్‌లనూ ఈ సందర్భంగా ప్రస్తావించారు. "అశోక్ గహ్లోట్‌కు నా ప్రత్యేక అభినందనలు. ప్రస్తుతం సొంత పార్టీలోనే అంతర్గత విభేదాలు ఎదుర్కొంటున్నారు. ఇంత సంక్షోభంలోనూ ఆయన అవన్నీ పక్కన పెట్టి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభో త్సవంలో పాల్గొనడం ప్రశంసనీయం. ఇది కచ్చితంగా స్వాగతించాల్సిన విషయం" జైపూర్ జంక్షన్ స్టేషన్‌లో వందేభారత్ ట్రైన్ ప్రారంభోత్సవం జరిగింది. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో పాటు రాజస్థాన్ గవర్నర్ కల్‌రాజ్ రైల్వే బోర్డ్ ఛైర్మన్ కూడా పాల్గొన్నారు. అయితే...రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే బోర్డ్ ఛైర్మన్ ఇద్దరూ రాజస్థాన్‌కు చెందిన వాళ్లే. ఇదే విషయాన్ని గుర్తు చేస్తూ ఛలోక్తులు విసిరారు ప్రధాని మోదీ. గహ్లోట్ జీ..మీా చేతుల్లో రెండు లడ్డులు పెట్టినట్టుగా

(మిగతా 2లో)



## భారత్‌లో ఎండెమిక్ దశకు కొవిడ్

**ప్రజాతపన , న్యూఢిల్లీ :**

గత కొన్ని రోజులుగా దేశంలో కరోనా వైరస్ మళ్లీ విస్తరిస్తుండటం ఆందోళనకు గురిచేస్తోంది. అయితే, కొత్త కేసులు పెరుగుతున్నప్పటికీ వైరస్ ఉధృతి తక్కువగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక, మన దేశంలో కొవిడ్ ఎండెమిక్ దశకు చేరుకుందని వైద్య వర్గాలు తాజాగా వెల్లడించడం ఊరట కలిగిస్తోంది. అంతేగాక, మరో రెండు వారాల్లో ఈ కేసులు తగ్గుముఖం పడతాయని సదరు వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుత వైరస్

(మిగతా 2లో)

## పేదరికానికి చికిత్స చేయాలనే పథకాలు

**విజయవాడ**



వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేద మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తూ వారి బాగుకోసం పాటు పడుతున్నామని సీఎం జగన్ అన్నారు. తాను అందిస్తున్న ఆర్థిక సాయం ద్వారా అక్కచెల్లెమ్మలు ఎదగాలని ఆకాంక్షించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. చిరునవ్వుతో కుటుంబాన్ని నడిపిస్తున్న గొప్ప వ్యక్తులు మహిళలు అని అన్నారు. అలాంటి అక్కచెల్లెమ్మలకు సెల్యూట్ చేస్తున్నానని, వీరికి భరోసా ఇచ్చే కార్యక్రమం ఈబీసీ నేస్తం అని అన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలోని ఎస్వీకేపీ డిగ్రీ కాలేజీ మైదానంలో బుధవారం (ఏప్రిల్ 12) బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం జగన్ బటన్ నొక్కి నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.జగనన్న ఈబీసీ నేస్తం ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు వయసు ఉన్న ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ వర్గాలకు చెందిన పేద మహిళలకు సీఎం జగన్ బటన్ నొక్కి వారి ఖాతాల్లో రూ.15 వేలు జమ చేశారు. ఇలా ఇప్పటిదాకా మూడేళ్లలో మొత్తం రూ.45 వేలు ఆర్థిక సాయం చేసినట్లయింది. నేడు ఖాతాల్లోకి బదిలీ చేసిన సొమ్ము మొత్తం రూ.658.60 కోట్లు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఈబీసీ నేస్తం ద్వారా అందించిన మొత్తం సాయం రూ.1,257.04 కోట్లు.ముసలాయన పాలనలో ఇది జరిగిందా - సీఎంసీఎం జగన్ మాట్లాడుతూ.. "46 నెలల్లో 2.07 లక్షల కోట్లు డీబీటీ ద్వారా లబ్ధిదారులకు అందించాం. మహిళల సాధికారిత కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టాం. మహిళలకు 30 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం ఈబీసీ నేస్తం, కాపు నేస్తం ఎన్నికల ముందు మేం హామీ ఇవ్వలేదు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌పై చట్టం చేశాం. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి. చంద్రబాబు హయాంలో ఈ సంక్షేమ

(మిగతా 2లో)

## బీజేపీ బలోపేతానికి కృషి-కిరణ్ కుమార్ రెడ్డి

**విజయవాడ**

బిజెపి లో ఎందుకు చేరానో ఇప్పటికే స్పష్టం గా చెప్పానని బీజేపీ నేత కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అయన మీడియాతో మట్లాడారు. ఆరవై సంవత్సరాలు పైన మా కుటుంబం కాంగ్రెస్ లోనే కొనసాగాం. వివిధ పరిణామాలు వల్ల రాష్ట్ర విభజనను వ్యతిరేకించి కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాం. విభజన తరువాత రెండు తెలుగు రాష్ట్రాలకు అనుగుణంగా నడవాలి. రాజకీయాలకు దూరం గా ఉన్న సమయంలో మళ్లీ కాంగ్రెస్ లో చేరాను. నాయకులు నిర్ణయం తీసుకునే ముందు ఆలోచన చేయాలి.

(మిగతా 2లో)



## జగన్ రెడ్డి పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేశారు

**నారా చంద్రబాబు నాయుడు**

**విజయవాడ**



ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, సర్పంచ్ ల నిధులు, విధులు లాక్కుని ఉత్సవ విగ్రహాలుగా మార్చారని టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో సర్పంచ్ లతో చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ వ్యవస్థను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలకు కూడా గౌరవం లేదు, చేసిన పనులకు బిల్లులు లేవు. వైసీపీ పాలన అంతమవ్వాలని వైసీపీ సర్పంచులే అంటున్నారు. ప్రకాశం జిల్లాలో ఓ సర్పంచి జగన్ ని

(మిగతా 2లో)

# వేలాది కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

సరుసజై స్టేడియంలో జరిగే బిహూ కార్యక్రమాన్ని తిలకిస్తారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి ప్రసంగించనున్నారు. అస్సామీ ప్రజల సాంస్కృతిక గుర్తింపు, జీవితానికి చిహ్నంగా బిహు నృత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పేందుకు మెగా ఈవెంట్ ను నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్‌లో ఒకే వేదికలో 10,000 కంటే ఎక్కువ మంది ప్రదర్శకులు/బిహు కళాకారులు పాల్గొంటారు. ఒకే వేదికపై ప్రపంచంలోనే అతిపెద్ద బిహు నృత్య ప్రదర్శన విభాగంలో కొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడానికి ప్రయత్నం జరగనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 31 జిల్లాల నుంచి కళాకారులు పాల్గొంటారు.

ఒఎఐఓూ, గౌహతి కార్యాచరణ అస్సాం రాష్ట్రానికి, మొత్తం ఈశాన్య ప్రాంతానికి ఒక ముఖ్యమైన సందర్భాన్ని సూచిస్తుంది. ఇది దేశవ్యాప్తంగా ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో మోడీ నిబద్ధతకు నిదర్శనమని సూచిస్తుంది. ఈ ఆసుపత్రికి శంకుస్థాపన కూడా మే 2017లో మోడీ చేశారు. రూ. 1,120 కోట్ల వ్యయంతో నిర్మించిన ఒఎఐఓూ గౌహతి 30 ఆయుష్ పడకలతో సహా 750 పడకల సామర్థ్యం కలిగిన అత్యాధునిక ఆసుపత్రి. ఈ ఆసుపత్రిలో వార్షికంగా 100 ఓఃఆ విద్యార్థులను తీసుకునే సామర్థ్యం ఉంటుంది. ఈశాన్య ప్రజలకు ప్రపంచ స్థాయి ఆరోగ్య సౌకర్యాలను అందిస్తుంది.

.నల్బారి, నాగావ్, కోక్రాఝర్‌లలో మూడు మెడికల్ కాలేజీలను వరుసగా దాదాపు రూ.615 కోట్లు, రూ.600 కోట్లు, రూ.535 కోట్లతో నిర్మించారు. ఒక్కో మెడికల్ కాలేజీలో వార్షికంగా 100 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు చేర్చుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.'ఆప్కే ద్వార్ ఆయుష్మాన్' ప్రచారాన్ని లాంఛనప్రాయంగా ప్రారంభించడం, సంక్షేమ పథకాలను 100 శాతం సంతృప్తికరంగా ఉండేలా ప్రతి లబ్దిదారునికి చేరువ కావాలనే మోదీ దార్శనికతను సాకారం చేసే దిశగా ముందడుగు అని ప్రభుత్వం ప్రకటనలో పేర్కొంది.ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఀః-ఖఓఏంజ) కార్డులను ముగ్గురు ప్రాతినిధ్య లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. ఆ తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో దాదాపు 1.1 కోట్ల ఀః-ఖఓఏంజ కార్డుల పంపిణీ జరుగుతుంది.అస్సాం అడ్వాన్స్‌డ్ హెల్త్ కేర్ ఇన్నోవేషన్ ఇన్‌స్టిట్యూట్ కి శంకుస్థాపన చేయడం ఆరోగ్యానికి సంబంధించిన రంగాలలో 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా' అనేది ప్రధానమంత్రి దార్శనికతను సాకారం చేసే దిశగా ముందడుగు కానుంది.గౌహతి హైకోర్టు ప్లాటినం జూబ్లీ ఉత్సవాల సందర్భంగా జరిగే కార్యక్రమానికి ప్రధాన మంత్రి హాజరవుతారు. ఈ సందర్భంగా అస్సాం పోలీసులు రూపొందించిన 'అస్సాం కాప్' అనే మొబైల్ అప్లికేషన్‌ను మోడీ ప్రారంభించనున్నారు. ఈ యాప్ క్రైమ్ అండ్ క్రిమినల్ నెట్‌వర్క్ ట్రాకింగ్ సిస్టమ్ డేటాబేస్, నేషనల్ రిజిస్టర్ నుంచి నిందితులు, వాహన శోధనను సులభతరం చేస్తుందని పేర్కొంది.

# పేదరికానికి చికిత్స చేయాలనే పథకాలు

(మొదటిపేజీ తరువాయి)

పథకాలు ఉన్నాయా? చంద్రబాబు అనే ముసలాయన పాలనలో ఒక్క రూపాయి అయినా మీ ఖాతాల్లో జమ అయిందా? ముసలాయన పాలనలో ఎవరు పంచుకున్నారు? ఎవరు దోచుకున్నారు, ఎవరు తిన్నారు ఆలోచన చేయండి" అని సీఎం అన్నారు.ఇప్పుడు ఎక్కడబడితే అక్కడ ఫోటోలు దిగుతూ చంద్రబాబు సెల్ఫీ ఛాలెంజ్ అంటున్నారని సీఎం జగన్ విమర్శించారు. టిడ్కో ఇళ్ల వద్దకు వెళ్లి ఫోటోలు దిగుతున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక, ఏకంగా 2 లక్షల కోట్లకు పైగా సొమ్ము డీబీటీ విధానం ద్వారా వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేశామని గుర్తు చేశారు. మరి చంద్రబాబు హాయాంలో ఆ డబ్బు అంతా ఏమైందో అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటింటికీ జరిగిన మంచి ఎంత అనేది బేరీజు వేసుకొనే సత్తా నీకు ఉందా చంద్రబాబు అని నిలదీశారు. ఈ నిజాలు మనిషి మనిషికీ తెలుసని అన్నారు. ఇలాంటి చంద్రబాబు ఇంటింటికీ స్టిక్కర్ వేయడానికి అర్హుడా అని ప్రశ్నించారు. ఇళ్ల ముందు సెల్ఫీ దిగే నైతికత గానీ, స్టిక్కర్ అతికించే అర్హత కానీ చంద్రబాబు ఉందా అని అక్కచెల్లెమ్మలు ప్రశ్నించాలని సీఎం జగన్ అన్నారు.

# జగన్ రెడ్డి పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేశారు

(మొదటిపేజీ తరువాయి)

గెలిపించి పెద్ద తప్పు చేశామని బహిరంగంగా మీడియా ముందు చెప్పుతో కొట్టుకున్నాడు. సర్పంచ్ లు తమ హక్కుల కోసం పోరాడాలి, లేదంటే ఆ పదవికి అన్యాయం చేసినవారవుతారు. జగన్ ఒక సైకో ఆ సైకోకు భయపడిపోతే రాష్ట్రం నాశనమవుతుంది, ఎదురు తిరిగి పోరాటం చేస్తే ప్రజలు మీకు అండగా ఉంటారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల కోసం సర్పంచ్ లు పోరాటం చేయాలి,అక్రమ కేసులకు భయపడొద్దు, టీడీపీ మీకు అన్ని విధాల అండగా ఉంటుంది. టీడీపీ అధికారంలోకి వస్తే సర్పంచ్ లకు పూర్వ వైభవం తీసుకొస్తాం, నిధులు, విధులు ఇచ్చి మీ హక్కులు కాపాడుతాం. గ్రామంలో ఉన్న సహజవనరుల్ని కాపాడుకోవటం సర్పంచ్ ల బాధ్యత వైసీపీ నేతలు అక్రమంగా మైనింగ్ , ఇసుక తవ్వకాలు జరిపితే ఎక్కడిక్కడ అడ్డుకోవాలి. ఇష్టానుసారం ఇసుక తవ్వితే భూగర్భ జలాలు ఎండిపోయి పర్యావరణం ప్రమాదంలో పడుతుంది తద్వారా భవిష్యత్ తరాలు నష్టపోతాయి. టీడీపీ హయాంలో పంచాయితీరాజ్ కి నరేగా నిధులు అనుసంధానం చేసి గ్రామాల్లో పంట కుంటలు తవ్వి భూగర్భజలాలు పెంచాం. వైసీపీ పంచాయితీ వ్యవస్థను ఎలా దుర్వినియోగం చేసిందో ప్రజలను చైతన్యం చేయాలి. సర్పంచ్ లకు అన్ని విధాల అండగా ఉంటాం, టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని పనులు చేయిస్తాం, పెండింగ్ బిల్లులు, నిధులు విడుదల చేస్తాం. వైసీపీ సర్పంచుల్ని కలుపుకుని ఛలో అమరావతి, ఛలో డిల్లీ, కలెక్టరేట్ల ముట్టడి వంటి కార్యక్రమాలు నిర్వహించండి. జగన్ రెడ్డి పంచాయితీ వ్యవస్థను దుర్వినియోగం తీరు ప్రజలకు వివరించండని అన్నారు..

# విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా

**తుగ్గలి**



తుగ్గలి మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో జరుగుచున్న అక్రమ ఇసుక రవాణాపై కర్నూల్ జిల్లా కలెక్టర్,ఎస్పీ లను కలిసి ఫిర్యాదు చేస్తామని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల రమేష్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొందిమడుగుల గ్రామంలో రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా అక్రమార్కులు ఇసుక రవాణా చేపడుతున్నారని,నిత్యం అక్రమ ఇసుక తరలిస్తున్న వారిని గ్రామ ప్రజలు పోలీస్, రెవెన్యూ వారికి నిల్వ ఉంచిన ట్రాక్టర్లతో సహా గతంలో చాలా సార్లు 20 ట్రిప్పర్లు రెండు ప్రొక్లైనర్లు పట్టించడం జరిగిందని, అయినా అక్రమార్కులు మాత్రం మరల రాత్రి వేలలో యధావిధిగా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని ఆయన తెలియజేశారు.ఒక ట్రాక్టర్ 6000 నుంచి 8000 దాకా తోలుతూ అక్రమాలకు పాల్పడుతూ పెద్ద ఎత్తున డబ్బులు పోగు చేసుకుంటూన్నారని ఆయన తెలియజేశారు. గ్రామంలో ప్రజలకు నిద్ర అనేది లేకుండా రాత్రి 9 గంటల నుండి తెల్లవారు 3 గంటల దాకా ప్రజలకు నిద్ర అనేది లేకుండా అక్రమార్కులు ఇసుక అక్రమ రవాణా చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్నారని,బొందిమడుగుల గ్రామంలో కొందరు వ్యక్తులు అక్రమ రవాణా ఇసుక కోసమే ట్రాక్టర్లు పెట్టుకొని ఇష్టానుసారంగా ఇసుక వాన చేస్తూ భారీగా డబ్బులు సొమ్ము చేసుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని బొందిమడుగుల రమేష్ తెలియజేశారు. బొందిమడుగుల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ట్రిప్పుకు కొంత కమిషన్ తీసుకొనిబుధవారం రోజున దేవనకొండ మండలం నరశ్యామల గ్రామానికి చెందిన ట్రాక్టర్లు ఉదయం7 నుంచి రెండు గంటల దాకా ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ అక్రమ ఇసుక రవాణాన్ని గ్రామానికి చెందిన ప్రజలు అడ్డగించి తుగ్గలి తహసిల్దార్,పత్తికొండ సిఐ మరియు తుగ్గలి ఎస్సైకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా స్పందించిన అధికారులు గ్రామానికి చేరుకొని ఇసుక రవాణా నిల్వతో ఉన్న ట్రాక్టర్ను స్టేషన్కు తీసుకొని పోవడం జరిగిందని,ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి బొందిమడుగుల గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా నిలుపుదల చేసి ట్రాక్టర్లను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బొందిమడుగుల గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# గహ్లోత్ జీ.. మీ చేతిలో రెండు లడ్డూలున్నాయ్

(మొదటిపేజీ తరువాయి)

ఉందని నవ్వుతూ అన్నారు. "గహ్లోట్ జీ మీ రెండు చేతుల్లో చెరో లడ్డు పెట్టినట్టుగా ఉంది. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజస్థాన్‌కు చెందిన వారే. రైల్వే బోర్డ్ చైర్మన్ కూడా రాజస్థాన్ వారే"అశోక్ గహ్లోట్‌తో ఉన్న మైత్రినీ గుర్తు చేసుకున్నారు ప్రధాని. తమ మైత్రిపైన గహ్లోట్‌కు ఎంతో గౌరవం ఉందని కొనియాడారు. "స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే జరగాల్సిన పనులు ఇప్పటికీ మన దేశంలో పెండింగ్‌లోనే ఉన్నాయి. కానీ మీరు నన్ను చాలా బలంగా నమ్మారు. మీ అభివృద్ధి పనులనూ నా ముందుంచారు. ఇది మీ నమ్మకం. మీ విశ్వాసమే మన మైత్రికి బలం. మన స్నేహంపైన మీకున్న నమ్మకానికి కృతజ్ఞతలు"

**- ప్రధాని నరేంద్ర మోదీ**

రాజస్థాన్‌లోని అజ్మేర్ నుంచి ఢిల్లీ రైల్వే స్టేషన్ మధ్యలో వందేభారత్ సర్వీస్‌లు అందించనుంది. ఏప్రిల్ 13 ఈ సర్వీస్ మొదలు కానుంది. అజ్మేర్- ఢిల్లీ మధ్యలో నడవనున్న ఈ ఎక్స్‌ప్రెస్ జైపూర్, అల్వార్, గుడ్‌గావ్ వద్ద ఆగుతుంది. ప్రస్తుతం ఈ రూట్‌లో శతాబ్ది ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. ఈ దూరం కవర్ చేసేందుకు కనీసంర 6 గంటల 15 నిముషాలు పడుతోంది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌తో ఈ ప్రయాణ సమయం గంట మేర తగ్గనుంది. ప్రపంచంలోనే తొలి సెమీహైస్పీడ్ ప్యాసింజర్ ట్రైన్ ఇదే. పర్యాటక ప్రాంతాలపైన రాజస్థాన్, పుష్కర్, అజ్మేర్ షరీఫ్ దర్గా ప్రాంతాలకు ఈ ట్రైన్ సర్వీస్‌లు నడవనున్నాయి. ఫలితంగా...ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశముంది.ఈ ట్రైన్ అందుబాటులోకి రావడం వల్ల సామాజికంగానే కాకుండా ఆర్థికంగానూ అభివృద్ధి సాధించేందుకు వీలవుతుందని కేంద్రం చెబుతోంది.

# భారత్‌లో ఎండెమిక్ దశకు కొవిడ్

(మొదటిపేజీ తరువాయి)

వ్యాప్తికి ఒమిక్రాన్ ఉపరకమైన **XBB**.1.16 వేరియంట్ కారణమని వైద్య వర్గాలు వెల్లడించాయి. ఒమిక్రాన్, దాని ఉపరకాల కారణంగా కేసుల పెరుగుదల వేగంగా ఉన్నప్పటికీ.. వైరస్ తీవ్రత తక్కువగా ఉన్నట్లు పేర్కొన్నాయి. ఇక, ఆసుపత్రిలో చేరికలు, మరణాలు పెరుగుతున్నట్లు ఆధారాల్లేవని తెలిపాయి. తాజా వ్యాప్తిలో ఆసుపత్రిలో చేరికలు అంచనాల కంటే తక్కువగా ఉన్నాయని పేర్కొన్నాయి. "మన దేశంలో కొవిడ్ ఎండెమిక్ దశ లోకి ప్రవేశిస్తోంది. అందువల్ల, వచ్చే 10-12 రోజులు కొత్త కేసులు పెరుగుతాయి. ఆ తర్వాత నుంచి వైరస్ వ్యాప్తి తగ్గుముఖం పట్టి కేసులు తగ్గుతాయి" అని వైద్య వర్గాలు వెల్లడించాయి.

గత కొన్ని రోజులుగా కొత్త కేసుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా 7,830 కేసులు నమోదవ్వగా.. రోజువారీ పాజిటివిటీ 3.65 శాతంగా ఉంది. అటు క్రియాశీల కేసుల సంఖ్య 40వేలకు చేరింది.

**ఎండెమిక్ దశ అంటే ఏంటీ..?**

పాండమిక్(మహమ్మారి)గా ప్రకటించిన వ్యాధి.. వ్యాప్తి చెందుతూ.. ఆ తర్వాత ఉద్ధృతి తగ్గి కాలానుగుణంగా కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం అవుతుంటుంది. అలాంటి వాటిని ఎండెమిక్ వ్యాధులుగా పిలుస్తారు. అంటే, వైరస్ వ్యాప్తిలో ఉన్నప్పటికీ.. దాని తీవ్రత తక్కువగా ఉంటుంది. డెంగీ, మలేరియా, చికెన్‌గన్యా, సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా లాంటి వ్యాధులు ఎండెమిక్ వ్యాధుల జాబితాలోకి వస్తాయి. ప్రస్తుతం ఇదే జాబితాలో కరోనా కూడా చేరిందని నిపుణుల అభిప్రాయం.

# బీజేపీ బలోపేతానికి కృషి-కిరణ్ కుమార్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ ను బలోపేతం చేయడానికి పని చేయాలని చూశాను. కానీ అక్కడ నిర్ణయాలు ఒక్కో రాష్ట్రం లో పార్టీ దెబ్బ తినే పరిస్థితి ఉంది. నాకు, రాహుల్ గాంధీకి మధ్య కొన్ని అంశాల పై చర్చ జరిగింది. పిసిసి అధ్యక్షుడు ఇస్తాం అన్నా ...వద్దు అని చెప్పా . నీళ్లు బాటిల్ నుంచి పడకముందే జాగ్రత్త ఉండాలని అన్నారు. కింద పడ్డాక.. మళ్లీ ఆ నీళ్లను సీసాలో పోయలేం అనే విషయాన్నే వాళ్లకి చెప్పా. అయినా అందరం కలిసి పని చేసి కాంగ్రెస్ కి ఓటు శాతం పెంచాం. కాంగ్రెస్ బలోపేతం అవుతున్న సమయంలో టిడిపి తో పొత్తుకు వెళ్లారు. ఎవరినీ అడగకుండా, చర్చించకుండా నిర్ణయాలు వల్ల బయటకి వచ్చా. మోడీ పాలన నచ్చి... ప్రజలకు మంచి చేయవచ్చనే నమ్మకం తో బిజెపి లోచేరాను. మా నాన్నకాలం నుంచి నేను రాజకీయాల్లో ఉంటున్నా. ఇందిరా గాంధీ సమయం నుంచీ కాంగ్రెస్ బలోపేతం అయిన పరిస్థితి కూడా వాళ్ల కి చెప్పా. అయినా కాంగ్రెస్ బలోపేతం పై వారు దృష్టి పెట్టలేదు. బిజెపి గ్రామ స్థాయిలో బలం పెంచుకునే కార్యక్రమం చేపట్టింది. 1984లో దేశంలో బిజెపి కి రెండు సీట్లు ఉంటే.. . కాంగ్రెస్ కి404 సీట్లు వుండేది. 2014లో ఏడు శాతం నుంచి31శాతం బిజెపి కి ప్రజా మద్దతు పెరిగింది. కాంగ్రెస్ కి 19.3శాతం 44 సీట్లు వచ్చాయి. 2019లో బిజెపికి 303, కాంగ్రెస్ కి 52 సీట్లు వచ్చాయి. ఎన్నికలలో గెలుపు, ఓటమి సహజం అయినా... పరిస్థితి బట్టి నిర్ణయాలు ఉండాలి. ప్రజల మధ్యన నేను ఉండాలా లేదా అని ఆలోచించా. కాంగ్రెస్ వల్ల ప్రజలకు చేరువ కాలేనని అర్థం అయ్యింది. బిజెపి లో ఉంటే ప్రజలకు దగ్గర కావచ్చనే నేను చేరాను. అసలు ప్రభుత్వం ఉందా లేదా అనేది త్వరలోనే మాట్లాడతా. అన్ని ప్రాంతీయ పార్టీ ల తీరు పైనా అప్పుడు స్పందిస్తా. బిజెపి బలోపేతం కోసం నా వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# స్విమ్స్ లో రోగులకు మరింత మెరుగ్గా సేవలందించాలి

**తిరుపతి**



స్విమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగ్గా సేవలందించాలని టిటిడి జెఈవో శ్రీమతి సదా భార్గవి కార్పొరేషన్ ఉద్యోగులను కోరారు. టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ లో చేరిన స్విమ్స్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గుర్తింపు కార్డుల జారీని జెఈఓ ప్రారంభించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో గల జెఈవో కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన 25 మంది కార్పొరేషన్ ఉద్యోగులకు జెఈఓ చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జెఈఓ మాట్లాడుతూ స్విమ్స్ లో వివిధ సొసైటీల్లో పనిచేస్తున్న దాదాపు 1800 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన వేతనం ఇతర సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కార్పొరేషన్ లో విలీనం చేసినట్టు చెప్పారు. ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో కార్పొరేషన్ ఉద్యోగులకు మేలు చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఆర్జిత సెలవులు వర్తింపచేశామని, ప్రమాదవశాత్తు ఉద్యోగి మరణిస్తే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కల్పించామని, గ్రాట్యూటీ చెల్లిస్తామని తెలియజేశారు. అదేవిధంగా గుర్తింపు కార్డుతో సుపథం మార్గం ద్వారా కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకునే అవకాశం కల్పించామని, రూ.20 చొప్పున నెలకు 10 లడ్డూలు సబ్సిడీపై పొందే అవకాశం ఇచ్చామని తెలియజేశారు. మొత్తం 17 రకాల ప్రయోజనాలు వర్తింపచేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సీఈఓ శేష శైలేంద్ర, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, జనరల్ మేనేజర్ ప్రసన్నలక్ష్మి, ఎడి(పిఆర్) రాజశేఖర్‌తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఎమ్మిగనూరు :**

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డివిజన్ కార్యదర్శి బి రాముడు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 21 లో నిత్యం పోలీసులు అక్రమ చలనాలు వేల రూపాయలు వేస్తున్నారని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులపై తగ్గించడానికి పెట్రోల్ డీజిల్ లీటర్ లీటర్ ధరపై రాష్ట్ర సుంకాన్ని రద్దు




చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు మోహన్ దాస్ షేక్ షబ్బీర్ మధుగౌడ చంద్రశేఖర్ రాజు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పొలిటికల్ టర్న్‌లో స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్

**విశాఖపట్టణం:**

రెండేళ్లుగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రైవేటీకరణకు సంబంధించి బిడ్డింగ్ గడువు సమీపిస్తోంది. సరిగ్గా ఇలాంటి సమయంలోనే ఃఖీూ ఎంట్రీ.. తెలంగాణ ప్రభుత్వ పెద్దల ప్రకటనలు పొలిటికల్ టర్న్ తీసుకున్నాయి. అదానీకి కట్టబెట్టేందుకే బయ్యారం గనులను.. విశాఖ ఉక్కును అమ్మేస్తున్నారని ఆరోపించిన మంత్రి ఖఖీ.. కేంద్రం చర్యలను అడ్డుకుంటామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ ప్రకటనలపై ప్రశ్నలు లేవనెత్తారు ఏపీ మంత్రి గుడివాడ అమర్నాథ్. ఈ విషయంలో రూల్ బుక్‌ను బయటకు తీశారు ఏపీ మంత్రి. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకం.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. మూడు లక్షల మంది ప్రజలు సాక్షిగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని సీఎం జగన్ గళం వినిపించారు. ప్రధానికి లేఖ రాశారు.. వైఎస్సార్‌సీపీ ఎంపీలు పార్లమెంట్‌లో నిలదీశారు. స్టీల్ ప్లాంట్ కార్మికుల ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలిచింది. మా పార్టీ, మా ప్రభుత్వం కార్మికుల పక్షానే ఉందని పేర్కొన్నారాయన. ఈవోఐలో భాగంగా స్టీల్‌ప్లాంట్‌కు సింగరేణి అధికారులు. స్టీల్‌ప్లాంట్ ఫండ్ రైజింగ్‌లో భాగంగా ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ తెలుసుకొనేందుకు సింగరేణి అధికారులు వైజాగ్ వచ్చారు. ఈ చర్యను ప్లాంట్ రా మెటీరియల్ కాస్ట్ తగ్గించుకునే వ్యూహంగానే చూస్తోంది వైసీపీ.ఉత్తరాంధ్ర సాగరతీరంలో ఏర్పడిన ఉక్కుతుఫాను తెలుగురాష్ట్రాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రైవేటీకరణకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుంటే.. రంగంలో దిగిన కేసీఆర్ నేనున్నానంటూ అధికారులను రంగంలోకి దింపారు. ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్‌లో పాల్గొనేందుకు సాధ్యాసాధ్యాలపై అధికారులు అధ్యయనం చేస్తున్నారు. అవకాశం ఉంటే మేమే ఆపేవాళ్లమని.. తెలంగాణ ప్రభుత్వమే కాదు అసలు సింగరేణి సంస్థకు కూడా బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం లేదంటూ ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. మలుపులు తిరుగుతున్న ఈ వ్యవహారంలో అసలు దోషి కేంద్రమే అంటూ కేటీఆర్ బైలదిల్లా థియరీ బయటపెట్టారు. విషయంలో ఎవరి వాదన ఎలా ఉన్నా.. పెట్టుబడుల ఉపసంహరణపై 2002లో కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ప్రజా ప్రయోజనాలు ముడిపడి ఉంటే బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ఇచ్చిన కొన్ని సడలింపులనే తెలంగాణ ఆధారంగా చేసుకుంది.

# బీఆర్ఎస్ కు ఫిరాయింపు ఎమ్మెల్యేలే సమస్య

**హైదరాబాద్:**

బీఆర్ఎస్ నుంచి జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సస్పెండ్ చేయడం సంచలనం అయింది. వీరిద్దరి సమస్య ఫిరాయింపులే. అంటే ఫిరాయింపుల ద్వారా బీఆర్ఎస్‌లోకి వచ్చిన వారి కారణంగా వీరికి టిక్కెట్లు దక్కలేదు. దక్కే చాన్స్ కూడా లేకుండా పోయింది. అందుకే వీరు బీఆర్ఎస్ తమను సస్పెండ్ చేసేదాకా తెచ్చుకున్నారు. అయితే వీరిద్దరే కాదని ఇంకా చాలా మంది ఉన్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. గత ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘన విజయం సాధించినా కాంగ్రెస్ నుంచి 12 మంది ఎమ్మెల్యేల్ని ఫిరాయించేలా చేసుకున్నారు. ఆ పన్నెండు చోట్ల టీఆర్ఎస్ తరపున పని చేసిన నేతలు పక్క చూపులు చూస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో వర్గ పోరాటం ఎక్కువగా ఉంది. కాంగ్రెస్ గుర్తుపై గెలిచి అధికార టీఆర్ఎస్ పార్టీలో చేరిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కేసీఆర్ మొదటే టిక్కెట్ హామీ ఇచ్చారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలు, టీడీపీ నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఆ పార్టీలకు రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్, టీడీపీ ఎల్పీలను సైతం టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ సిట్టింగ్‌లకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ఓడిపోయిన ప్రతీ చోటా బలమైన అభ్యర్థులు ఉన్నరు. పట్నం మహేందర్ రెడ్డి, తీగల కృష్ణారెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహా ఫిరాయించిన ఎమ్మెల్యే ఉన్న ప్రతీ చోటా బలమైన బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. వారంతా ఇప్పుడు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. జూపల్లి కృష్ణారావుపై గెలచిన హర్ష వర్ధన్ రెడ్డిని పార్టీలో చేర్చుకున్నారు. టిక్కెట్ రాదని ఆయన దారి ఆయన చూసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఫిరాయించే నేతల సంఖ్య ఎక్కువగా ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు బీఆర్ఎస్ కాకపోతే బీజేపీ, కాంగ్రెస్ ఉన్నాయి . రెండు పార్టీలు పుంజుకున్నట్లుగా కనిపిస్తూండటంతో నేతలకు అవకాశాలకు కొదువలేకుండా పోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్, శివారు నియోజకవర్గాల్లో గెలిచిన వారిలో ముగ్గురు, నలుగురు.. కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల నుంచి కొంత మంది కీలక నేతలు టిక్కెట్లు దక్కకపోతే బీజేపీ లేదా కాంగ్రెస్ లోకి వెళ్లాలని అనుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఆదిలాబాద్, మెదక్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలూ తమతో టచ్‌లో ఉన్నారని బీజేపీ నేతలు చెప్తున్నారు. ఇక వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. నల్లగొండ జిల్లాకు చెందిన మరో ఎమ్మెల్యే సైతం బహిరంగంగానే తన అసహనాన్ని వెళ్లగక్కుతున్నారు. 2018లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ గెలిచిన దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి చేరికలను నాయకత్వం ప్రోత్సహించింది. మరికొన్ని చోట్ల ఆల్టర్నేట్ నేతలపై దృష్టి సారించింది. దీంతో డిఫెన్స్‌లో పడిన కొందరు ఎమ్మెల్యేలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారని అంటున్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంది నేతలు పార్టీ వీడి పోతారని ప్రచారం జరిగినా.. సర్దుబాటు చేయడంలో బీఆర్ఎస్ అగ్రనాయకత్వం పెద్దగా ప్రయత్నించలేదు. పిరాయింపు ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో బలమైన నేతలకు సరైన గౌరవం ఇవ్వలేకపోయారు. ఫలితంగా వారంతా పార్టీకి దూరమయ్యే పరిస్థితి ఉంది. విమర్శలు చేస్తున్నారని ఇప్పటికిప్పుడు ఇద్దర్ని సస్పెండ్ చేసినా వారు పార్టీకి వ్యతిరేకంగా మారింది.. తమను కాదని ఫిరాయింపు దార్లను ప్రోత్సహించినప్పుడే. ఇతర చోట్లా కూడా ఉన్న ఈ అసంతృప్తి బయటపడితే ప్రమాదమని.. హైకమాండ్ వెంటనే ఇలాంటి అసంతృప్తుల్ని సర్దుబాటు చేయాలన్న అభిప్రాయం బీఆర్ఎస్ సానుభూతిపరుల్లో వినిపిస్తోంది.

# ఎమ్మెల్యే వర్సెస్ ఛైర్ పర్సన్-బోధన్ లో ఫ్లెక్సీల వార్

**నిజామాబాద్:**

నిజామాబాద్ జిల్లా బోధన్ లోని బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్యపోరు తారాస్థాయికి చేరుతోంది. ఓ చలివేంద్రం ఏర్పాటు చేసిన మున్సిపల్ ఛైర్ పర్సన్ భర్త శరత్ రెడ్డి ఫ్లెక్సీ వేయించారు. ఇందులో ఎమ్మెల్యే ఫోటో లేకుండా కేసీఆర్, కేటీఆర్, కవిత ఫోటోలు మాత్రమే పెట్టారు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే అనుచరులు ఫ్లెక్సీని చింపేశారు. ఫ్లెక్సీ చింపిన విషయంపై శరత్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మళ్లీ బోధన్ లో ఫ్లెక్సీవార్ మొదలైంది. ఎమ్మెల్యే షకీల్, మున్సిపల్ ఛైర్మన్ తూము పద్మావతి భర్త శరత్ రెడ్డి ఇద్దరు చాలా క్లోజ్ గా ఉండేవారు. కానీ కొన్ని రోజులుగా వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా తయారైంది. అనేక ఏళ్లుగా కలిసివున్న వీరి స్నేహం నువ్వా నేనా అనే స్థితికి చేరింది. దీంతో బోధన్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరు పార్టీ శ్రేణుల్లో ఆందోళనను కలిగిస్తోంది. వీరి మధ్య వైరం అధిష్టానానికి తలనొప్పి వ్యవహారంగా మారింది. బోధన్ పట్టణంలో ఫ్లెక్సీల వార్ విభేదాలను బహిర్గతం చేసింది. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న సమయంలో బోధన్ లో పరిణామాలు హాట్ టాపిక్ గా మారాయి. తన సొంత నియోజకవర్గమైన బోధన్ లో జరుగుతున్న పరిణామాలను ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకెళ్లారు. కీలకమైన బోధన్ పట్టణంలో వర్గపోరుకు దారితీయడం పార్టీకి నష్టం కలిగించే అంశమే. మున్సిపల్ ఛైర్మన్ భర్త శరత్ రెడ్డికి బోధన్ పట్టణంతో పాటు రూరల్ ఏరియాలో మంచి పట్టుంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా శరత్ రెడ్డి పార్టీ మారితే బీఆర్ఎస్ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. అయితే గత కొద్ది నెలలుగా నెలకొన్న రగడపై అధిష్టానం, జిల్లా నాయకత్వం ఎలాంటి చొరవ తీసుకోకపోవడం వీరి మధ్య దూరం మరింత పెరిగినట్లు చేసింది. బోధన్ లో ఫ్లెక్సీల వార్ మొదలైంది. చాలాకాలం నుంచి అంతర్గతంగా విభేదాలు ఉన్నప్పటికీ ఇటీవలే అవి బహిర్గతం అయ్యాయి. మార్చి 7న ఎమ్మెల్యే షకీల్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మున్సిపల్ ఛైర్ పర్సన్ పద్మావతి ఫోటో వేయలేదు. దీనిని అవమానంగా భావించిన శరత్ రెడ్డి తర్వాత మార్చి 13న వచ్చిన ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు సందర్భంగా ఛైర్మన్ పద్మావతి తరఫున ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే షకీల్ ఫోటో పెట్టలేదు. ఎమ్మెల్యే ఫోటో పెట్టకపోవడంపై ఆగ్రహంతో కొందరు ఫ్లెక్సీలను చింపివేశారు. ఈ ఫ్లెక్సీల వివాదంతో ఒక్కసారిగా విభేదాలు వీధికెక్కాయి. ఇది మరువక ముందే నాలుగు రోజుల క్రితం శరత్ రెడ్డి తన ఛారిటీ నుంచి పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ఫ్లెక్సీలో ఎమ్మెల్యే షకీల్ ఫోటో లేకపోవడాన్ని గుర్తించిన అనుచరులు మళ్లీ ఫ్లెక్సీని చింపేశారు. ఈసారి శరత్ రెడ్డి ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఫిర్యాదు స్వీకరించకపోవడంతో కొంత వాగ్వాదం జరిగింది. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించడంతో చివరికి పిర్యాదు తీసుకున్నారు. అటు శరత్ రెడ్డిపై కూడా కేసు నమోదు చేయడం కలవరం రేపింది. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఏసీపీ కేసు నమోదు చేయటం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ రగడ ఎటువైపు మలుపు తిరుగుతుందోననే టెన్షన్ నెలకొంది.బోధన్ పట్టణంలో రెండేళ్ల క్రితం శివాజీ విగ్రహం ఏర్పాటు తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. పెద్ద ఎత్తున పోలీసులు బలగాలు రంగంలోకి దిగడంతో వారం రోజుల తర్వాత వివాదం సద్దుమణిగింది. శివాజీ విగ్రహం ఏర్పాటు రాత్రికిరాత్రే జరిగింది. ముందురోజు శరత్ రెడ్డి రైస్ మిల్ లో విగ్రహం పెట్టారని వార్తలు వచ్చాయి. విగ్రహం పెట్టించడంలో శరత్ రెడ్డి హస్తం ఉందని భావించిన ఎమ్మెల్యే షకీల్ అప్పటి నుంచి శరత్ రెడ్డి పై కోపం పెంచుకున్నాడని ప్రచారం జరుగుతోంది. నిజానికి శివాజీ విగ్రహం ఏర్పాటు తర్వాతనే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తి దూరం పెరిగింది. తర్వాత ఛైర్ పర్సన్ కు అధికారుల నుంచి, కొంతమంది కౌన్సిలర్లతో సహాయనిరాకరణ మొదలయ్యింది. మున్సిపల్ వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. విభేదాలతో ఛైర్ పర్సన్ పద్మావతి, భర్త శరత్ రెడ్డిలు తీవ్ర నిరాశలో ఉన్నారు. అధిష్టానం కూడా పట్టించుకోకపోవడం, షకీల్ మెట్టుదిగకపోవడం దూరాన్ని పెంచడమే కాకుండా విభేదాలు తీవ్రమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇక బీఆర్ఎస్ పార్టీలో శరత్ రెడ్డి దంపతులు ఇమడలేకపోతున్నామని అనుచరులతో అన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే బీఆర్ఎస్ కు మున్సిపల్ ఛైర్ పర్సన్ దంపతులు స్వస్తి చెప్పనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే వర్సెస్ ఛైర్ పర్సన్ మధ్య విభేదాలకు అధిష్టానం ఎప్పుడు ఫుల్ స్టాఫ్ పెడుతుందని బోధన్ బీఆరెస్ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి.

# రెంటికి చెడ్డ రేవడిలా డీఎస్

**హైదరాబాద్:**



రాజకీయా ల్లో చక్రం తిప్పిన ధర్మపురి శ్రీనివాస్ రాజకీయ జీవితం ఇప్పుడు రెంటికీ చెడ్డ రేవడిలా మారింది. తాజాగా ధర్మపురి కుటుంబ కథా చిత్రం ఎవరికీ అర్థంకాకుండా పోతోంది. ఆయనతో పాటు ఆయన కుమారుల రాజకీయ భవితవ్యం కూడా ప్రశ్నా ర్థకంగా మారింది. తాజాగా చోటుచేసుకున్న పరిణామాలతో ఇటు బీజేపీలో అర్వింద్ పలుచనయ్యారు. అదే సమయంలో కాంగ్రెస్ లో సంజయ్ చులకనైపోయారు. కాదేదీ రాజకీయాలకు అనర్హం అన్న పాతకాలం నాటి కొటేషన్ ప్రస్తుత రాజకీయాలకూ సరిగ్గా అతికినట్లు సరిపోతుంది. ఏ సంఘటన జరిగినా దాన్ని రాజకీయం చేస్తూనే ఉంటాయి పార్టీలు. ఘటనలే కాదు, మనుషులనూ పొలిటికల్ గేమ్ లో పావులుగా వాడే స్తున్నారు. కాంగ్రెస్ లో డీఎస్ ఎపిసోడ్.. ఆ పార్టీలో కలకలం రేపుతోంది. తాజాగా జాయినింగ్.. ఆ మరుసటి రోజే రిజైన్ తో ధర్మపురి కుటుంబ రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి రాష్ట్రంలో రెండు దశాబ్దాలు తిరుగులేని నేతగా వెలుగొందిన డీఎస్ రాజకీయం నేడు వెల వెలబోతుంది. డి.శ్రీనివాస్ గతంలో పీసీసీ అధ్యక్షుడు వైఎస్సార్ తో కలిసి కాంగ్రెస్ ను ఉరకలెత్తించారు. హస్తం పార్టీలో కింగ్ గా ఉన్నారు. ఇదంతా ఒకప్పటి మాట. ఇప్పు డు బీఆర్ఎస్ మాజీ ఎంపీగా, కారు పార్టీకి అంటరాని నేతగా ఉన్నారు. డీఎస్ కుమారుడు ధర్మపురి అర్వింద్ బీజేపీ ఎంపీ గా దూసుకుపోతున్నారు. తండ్రి బీఆర్ఎస్ కు దూరమవడంతో.. ఆయన బీజేపీలో చేరుతారని అనుకున్నారు. యువనేతలు ధర్మపురి బ్రదర్స్ కు వ్యక్తిగతంగా, రాజకీయంగా ఒకరంటే ఒకరికి అసలే మాత్రం పడదు. అందుకే, తమ్ముడు బీజేపీలో ఉంటే.. అన్న కాంగ్రెస్ లో చేరారు. ఆ కార్యక్రమానికి తానూ హాజరై.. కొడుకును ఆశీర్వదించాలని భావించారు.కానీ తానొకటి తలిస్తే, కాంగ్రెస్ నేతలు మరొకటి తలచారు. సంజయ్ చేరిక సందర్భంగా గాంధీభవన్ కు వచ్చిన డీఎస్ కు కాంగ్రెస్ కండువా కప్పేసి పార్టీలో చేరినట్టు ప్రకటించేశారు హస్తం నేతలంతా కలిసి. ఈ వార్త మీడియాలో బ్రేకింగ్ న్యూస్ వచ్చేలా హడావుడి చేశారు. కట్ చేస్తే.. ఆ మర్నాడే తాను అసలు కాంగ్రెస్ లో చేరలేదని, అదంతా అబద్ధమంటూ ఓ వీడియో రిలీజ్ చేశారు డి. శ్రీనివాస్. పనిలో పనిగా ఒకవేళ తాను పార్టీలో చేరానని మీరు అనుకుంటే.. ఇదిగో నా రాజీనామా అంటూ లేఖ కూడా విడుదల చేశారు. ఆఖరి దశలో నలిగిపోతున్న డీఎస్ కు గడిచిన రెండు, మూడేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన ఎప్పటినుంచో యాక్టివ్ పాలిటిక్స్ కు దూరంగా ఉంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన ఏ పార్టీలో చేరినా పెద్దగా ఉపయోగం ఉండక పోవచ్చు, నిజామాబాద్ మాజీ మేయర్ సంజయ్ కాంగ్రెస్ లో చేర్చుకుని ఖుషీ చేసుకోవాల్సిన కాంగ్రెస్ నేతలు, కాస్త ఓవరాక్షన్ చేసి.. డీఎస్ ను సైతం పార్టీలో కలిపేసుకున్నారు. ఆ సమయంలో నేతలంతా తనను సన్మానిస్తున్నారని అనుకున్నారు కాబోలు డీఎస్. ఇంటికెళ్లాక కానీ ఆయనకు అసలు జరిగిందేంటో తెలీలేదు.

# జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రిహరీష్

**అందోల్**



సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గమ్ లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు మంత్రి హరీష్ రావు బుధవారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ , ఎమ్మెల్యే క్రాంతి కిరణ్,ఎంపీ బి బి పాటిల్, జడ్పీ చైర్మన్ మంజు శ్రీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది. సమాజహితం కోసం కృషి చేసే వృత్తి జర్నలిజం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 12 వేల అక్రిడేషన్ జర్నలిస్టులు ఉంటే, తెలంగాణ రాష్ట్రంలో 21295 అక్రిడాషన్లు ఉన్నవి. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా100 కోట్లు జర్నలిస్టుల సంక్షేమ నిధి ఇచ్చారు. 15 కోట్ల తో మీడియా భవన్ నిర్మాణం పూర్తి అయింది.చనిపోయిన జర్నలిస్టుల కుటుంబలను తెలంగాణ ప్రభుత్వం ఫించన్ ఇచ్చి ఆదుకుంటున్నది.ప్రజలకు వాస్తవాలను చెప్పే భాద్యత జర్నలిస్టులదే.తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం విస్తృతంగా చెప్పండని అన్నారు.ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చొరవతో నియోజకవర్గమ్ లోని జర్నలిస్టుల కు ఇండ్ల స్థలాలు ఇవ్వడం సంతోషంగా ఉంది. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో మంత్రి హరీష్ రావు చొరవతో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వడం సాధ్యమైనది. తెలంగాణ ఉద్యమం కీలకంగా ఉన్నజర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వడం సంతోషంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం 100 కోట్లు కేటాయించినది. దేశంలో ఎక్కడలేని విధంగా జర్నలిస్టులకు కష్ట సుఖాలలో సీఎం కేసీఆర్ అండగా ఉన్నారు. మీడియా భవన్ కట్టించిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు..

## మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడనున్నాడా?

**హైదరాబాద్ :**



టీ కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పి దాపురించింది. మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పార్టీ వీడనున్నారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఆయనకు తాజాగా టీపీసీసీ షో కాజ్ నోటీస్ జారీ చేసింది. దీనిపై మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల మహేశ్వరరెడ్డి పోరుబాట పాదయాత్రను నిర్వహించనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ పాదయాత్రకు అధిష్టానం బ్రేక్ వేసింది. దీంతో మనస్తాపం చెందిన మహేశ్వరరెడ్డి.. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ క్రమంలోనే మహేశ్వర్ రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ టీపీసీసీ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు గంటలోపు వివరణ ఇవ్వాలని టీపీసీసీ ఆదేశించింది. దీనిపై మహేశ్వరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. "నాకు షోకాజ్ నోటీస్ ఇచ్చే అధికారం పీసీసీకి లేదు.నేను ఏఐసీసీ అమలు కమిటీ చైర్మన్‌ను. నన్ను నియమించింది సోనియా గాంధీ. నాకు నోటీస్ ఇవ్వాల్సింది కూడా ఏఐసీసీ. పార్టీలో కొత్తగా వచ్చిన వారికి నియమావళి తెలవదు. నేను పార్టీ మారుతున్నట్లు నిన్నటి నుంచి నా మీద కొన్ని వదంతులు వస్తు న్నాయి. పదే పదే ఇలాంటి ప్రచారం జరగడం బాధాకరం. నాకు షోకాజ్ ఎందుకు ఇచ్చారో వారే సమాధానం చెప్పాలి. నాకు షోకాజ్ ఇచ్చే అర్హత ఉందా ఆలోచించాలి. నా మీద కొందరు కక్ష సాధింపు చేస్తున్నారు. పార్టీ నుంచి బయటకు పంపే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారో తెలియడం లేదు. రేవంత్ రెడ్డి టీపీసీసీ చైర్మన్ కావాలని కోరుకున్న వ్యక్తిని నేను. ఆయన టీపీసీసీ పీసీసీ చైర్మన్ కావడానికి నా వంతు కృషి చేశా. సీనియర్లు, రేవంత్ మధ్య గ్యాప్ లేకుండా కూడా నేను ప్రయత్నం చేశా" అని పేర్కొన్నారు.

### ఏ రోజు నేను పార్టీ గీత దాటలేదు..

ఇంకా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "ఏ రోజు నేను పార్టీ గీత దాటలేదు. అంతర్గత సమావేశాల్లో మాత్రమే నేను మాట్లాడినా. రేవంత్ వెలుమ కమ్యూనిటీ మీద మాట్లాడినప్పుడు మాత్రమే నేను మాట్లాడలేదు. ఇప్పటికీ రేవంత్ రెడ్డి అంటే నాకు అభిమానం. సీనియర్ల మీటింగ్ నా ఇంట్లో ఉంటే దిగ్విజయ్ కోరిక మేరకు వాయిదా వేశాం. జనరల్ సెక్రటరీని మార్చమని మేము ఎప్పుడూ కోరలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటా. షోకాజ్ ఇవ్వడం బాధాకరం. ఖర్గేను కలిసి నిర్ణయం తీసుకుంటా. నేను పార్టీ మారాలంటే బాజాప్త రాజీనామ చేసి వెళతా. నేను పార్టీ మారాలని ఏ రోజు అనుకోలేదునా సమావేశాలకు బీజేపీ నేత అటెండ్ అయ్యారనేది పచ్చి అబద్ధం. అమిత్ షా ను బీజేపీ పెద్దలను కలిసేవారికి షోకాజ్ ఇచ్చే దైర్యం లేదు. కానీ నాకు ఎందుకు ఇచ్చారో అర్థం కావడం లేదు" అని పేర్కొన్నారు.

## దిశ ఎన్ కౌంటర్ కేసు జూన్ 21 కు వాయిదా

**హైదరాబాద్**

దిశ ఎన్కౌంటర్ కేసు లో కమిషన్ నివేదిక పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. లాయర్ నిరంజన్ రెడ్డి ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిగా, ఎన్కౌంటర్ బాధితుల తరఫున హైకోర్టులో లాయర్ కృష్ణమాచార్య వాదనలు వినిపించారు. లాయర్ కృష్ణమాచార్య మాట్లాడుతూ ఎన్కౌంటర్ లో పాల్గొన్న 10 మంది పోలీసులకు హైకోర్టు నోటీసు ఇచ్చింది. ఎన్కౌంటర్ సమయంలో సీపీ గా ఉన్న సజ్జనార్ కు నోటీస్ అందుకున్నారు . నోటీసులో తమ వాదన వినిపించాలని హైకోర్టు పేర్కొంది. మరోవైపు ఎన్కౌంటర్ లో పాల్గొన్న పోలీసులపై 302 కేసు పెట్టాలని హైకోర్ట్ ను కోరామని అన్నారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి అని కూడా కోరామనిఅన్నారు. హైకోర్టు నష్టపరిహారం అంశం లో సానుకూలంగా ఉన్నట్టు అనిపిస్తోంది. దిశ కేసు తుది ఘట్టానికి చేరుకున్నట్టు తెలుస్తోంది. మరో రెండు వాయిదాల్లో తీర్పు వచ్చే అవకాశం ఉందని అయన అన్నారు. హైకోర్టు ఈ కేసును జూన్ 21 వాయిదా వేసింది.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ తాళాలు గల్లంతు కేసు విచారణ ఈ నెల 18 కి వాయిదా

**హైదరాబాద్**

తెలంగాణ హైకోర్టు లో ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ తాళాల గల్లంతు పై విచారణ జరగింది. ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాను హైకోర్టు ఆదేశించింది. తదుపరి చర్యలు ఏం తీసుకుంటారో తెలపాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 18కి వాయిదా వేసింది. 2018లో కాంగ్రెస్ అభ్యర్థి లక్షన్ కుమార్ పై 441 ఓట్ల తేడాతో మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపొందారు.దాంతో లక్షన్ కుమార్ హైకోర్టు ను ఆశ్రయించారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## గడగడలాడిస్తున్న గజరాజుల గుంపు

**చిత్తూరు**

పలమనేరు రూరల్ లోని పలు ప్రాంతాల్లో మంగళవారం రాత్రి 7 గంటలకే 22 ఏనుగుల గుంపు చెత్తపెంప గ్రామంలో హల్ చల్ చేసాయి. తరువాత నలగాంపల్లి గ్రామానికి వచ్చి గ్రామంలో చిట్టి నాయుడు అనే రైతుకు చెందిన ఎకరా రాగిపంటను తొక్కి నాశనం చేశాయి. మీదుగా ఈ ఏనుగుల గుంపును అటవీశాఖ అధికారులు గమనించారు. ట్రాకర్స్ కలసి వాటిని తరిమెందుకు చెత్తపెంట నుంచి ఆ తరువాత కోటూరు మీదుగా మండీపేట గ్రామ సమీపంలో సంచరించాయి. ఈ గుంపు ఏనుగులను అష్టకష్టాలు పడి ఏనుగులు పంటలపై వెళ్ళనీయకుండా వూసరపెంట మీదుగా తరలిస్తుండగా అర్ధరాత్రి ఆటవీ సిబ్బంది పై తిరగబడ్డాయి. అక్కడనుండి కాలవపల్లికి దొమ్మరపాపమ్మ గుడికి మద్యన పంటపొలాలమీదుగా వాటిని అష్టకష్టాలు పడి ఉదయం 6 గంటలకు గుడియాత్తం రోడ్డు దాటి అడవిలోనికి మళ్ళించారు..

## వానలే..వానలు

**హైదరాబాద్:**

ఈ ఏడాది భారతదేశంలో వర్షాలకు ఎలాంటి లోటు లేదని భారత వాతావరణ శాఖ చెప్పింది. నైరుతి రుతుపవనాలతో ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదు అవుతుందని ప్రకటించింది. నైరుతి రుతుపవనాల సమయంలో వాయువ్య భారతదేశం, పశ్చిమ, మధ్య, ఈశాన్య ప్రాంతాల్లో సాధారణం నుంచి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ద్వీపకల్ప ప్రాంతాలను ఆనుకొని ఉన్న తూర్పు, ఈశాన్య ప్రాంతాలు, వాయువ్య ప్రాంతాల్లో సాధారణ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలినో పరిస్థితులు వర్షాకాలం సమయంలో వచ్చే అవకాశాలు ఉన్నాయని.. ద్వితీయార్థంలో దీని ప్రభావం ఉండే అవకాశాలు మరింత ఉన్నట్లు చెప్పుకొచ్చింది. అయితే ఇటీవలే భారతీయులకు బ్యాడ్ న్యూస్ అంటూ ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉంటాయని, వర్షాలు కూడా ఆశించిన స్థాయిలో ఉండని ఈ సంస్థ తెలిపింది. దేశంలో రుతుపవన వర్షాలు సాధారణం కంటే తక్కువగా ఉండనున్నాయని చెప్పుకొచ్చింది. కరువు ఏర్పడేందుకు 20 శాతం అవకాశాలు ఉన్నాయని చెప్పుకొచ్చింది. కానీ ఐఎండీ దీనికి భిన్నంగా వర్షాలు కురుస్తాయని చెప్పింది. రైతులు ఫికర్ పడొద్దంటూ భరోసా ఇచ్చింది.

## గ్యాస్ లీకయి చెలరేగిన మంటలు

**కడప**

కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం ఆజాద్ నగర్ లో ఒక ఇంటిలో గ్యాసు లీక్ అయి ఇంట్లో మంటలు చెలరేగాయి. ఇంట్లో గ్యాస్ లీక్ అవ్వడంతో గ్యాస్ ఎక్కడ పేలుతుందో అని ఆజాద్ నగర్ ప్రజలు భయాందోళన చెందారు. అగ్నిమాపక సిబ్బంది త్వరగా స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో ఉన్న వస్తువులు పాక్షికంగా కాలిపోయాయి. పెద్ద ప్రమాదం తప్పడంతో ఆజాద్ నగర్ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు

## పోలీసుల సివిక్ యాక్షన్ పోగ్రామ్

**అల్లూరి సీతారామరాజు**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పీకే గూడెంలో చింతపల్లి అడిషనల్ ఎస్పీ ప్రశాంత్ శివ కిషోర్ ఆధ్వర్యం లో సిఆర్పిఎఫ్ 234 కమాండెంట్ బిరేంద్ర కుమార్, జీకే వీధి సీఐ జి అశోక్ కుమార్ సారధ్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీకే గూడెం పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులకు దుస్తులు,వంట సామాగ్రి గొడుగులు పంపిణీ చేశారు. యువతకు టీ షర్టు,.వాలీబాల్ కిట్లు, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత చదువులు చదివించి ఆదర్శ వంతు లుగా బతకాలని అన్నారు. ఇప్పుడు ఉన్న అనేకమంది అధి కారులు, ప్రజాప్రతినిధులు మొదట వారి గ్రామాలలో గవర్నమెంట్ బడి లో చదువుకున్న వారేననిఅన్నారు. అదే విధంగా మన పిల్లలను తప్పకుండా బడికి పంపించి చదివించాలని కోరారు. మిషన్ వాత్సల్య పథకానికి అర్హులను గుర్తించాలని ఈ సందర్భం గా తెలిపారు. గర్భిణీలకు ఆస్పత్రి కి తరలించడానికి గ్రామస్తులు సహ కరించాలని కోరారు

## మంటలకు కారు అహుతి

**విజయవాడ**

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం పెరికేడు గ్రామ సమీపంలో హైవేపై షార్ట్ సర్క్యూట్ తో కారు దగ్ధం అయింది. ఏలూరు నుంచి విజయవాడ వస్తుండగా ఘటన జరిగింది. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు. ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదు.

## కిరణ్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతం

**విజయవాడ**

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి భాజపా నేత, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం చేరుకున్నారు. అయనకు విమానాశ్రయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, జీవీఎల్ నరసింహన్, సునీల్ ధియోధర్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, ఇతర నాయకులు ఘన స్వాగతం పలికారు.

# విశాఖ కేంద్రంగా బీఆర్ఎస్ రాజకీయం

**విశాఖపట్టణం:**

జాతీయ పార్టీగా మారిన బీఆర్ఎస్... ఏపీలో విస్తృతంగా దూసుకెళ్లాలని చూస్తోంది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాల మేరకు ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ తోట చంద్రశేఖర్ విశాఖలో మకాం వేశారు. ఇతర పార్టీలకు చెందిన కీలక నేతలను ముఖ్యంగా వివిధ పార్టీల్లో ఉంటూ అసంతృప్తికి లోనైన వారిని తమ పార్టీలోకి ఆహ్వానించే పనిలో పడ్డారాయన. ముఖ్యంగా ఉత్తరాంధ్ర నేతలపై దృష్టి పెట్టింది బీఆర్ఎస్ పార్టీ. ప్రస్తుతం ఃఖీూ పార్టీ వైఖరి చూస్తుంటే విశాఖనే తమ పార్టీ కార్యకలాపాలకు కేంద్రంగా మార్చుకునే ఉద్దేశ్యంతో ఉన్నట్టు తెలుస్తోంది. ఆ పార్టీ ఏపీలో తమ తొలి కార్యక్రమంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ రద్దు ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. స్టీల్ ప్లాంట్ కార్మికులకు బాసటగా నిలించారు. వైజాగ్‌లోని ఆర్కే బీచ్ నుంచి ర్యాలీగా వెళ్లి మరీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికులు,ఉద్యోగులు చేస్తున్న ఉద్యమానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్ర శేఖర్ సంఘీభావం ప్రకటించారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ తమ మద్దతు పూర్తిగా కార్మికులకు ఉంటుందని స్టీల్‌ప్లాంట్‌ను కాపాడకుంటామన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ రద్దు ఉద్యమానికి తమ మద్దతు తెలిపారు. విశాఖ పొట్టను ప్రధాని, ఆదానియే కొడుతున్నారని విమర్శలు చేశారు. దీన్ని ఇలానే వదిలేస్తే రేపు తెలంగాణ లోని సంస్థలను కూడా కేంద్రం ప్రవేటు పరం చేస్తుందని ఆయన అన్నారు. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే స్టీల్ ప్లాంట్ ఉద్యాన్ని కేంద్రంగా చేసుకొని ఆంధ్రప్రదేశ్‌లో పాగా వేయాలనేది బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్‌గా తెలుస్తుంది. దీనిపై ప్రజల్లో కూడా విస్తృతంగా చర్చ నడుస్తోంది. ఉద్యమ నేపథ్యంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒకవేళ స్టీల్‌ప్లాంట్ ఉద్యమాన్ని భుజానికి ఎత్తుకుంటే ఎలా ఉంటుందనే ఆలోచన చాలా మందిలో ఉంది. దీన్ని బేస్‌గా చేసుకొని వివిధ పార్టీల్లో ఉన్న అసంతృప్త నేతలపై ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్. ఉత్తరాంధ్రలో అధికార, విపక్షాలకు చెందిన అసంతృప్తి నేతలను ఃఖీూ లోకి ఆహ్వానించే పనిలో ఉంది ఆ పార్టీ అగ్రనాయకత్వం. ముందుగా అలాంటి వాని గుర్తించి ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ మాట్లాడతారు. వాళ్లు ఓకే అంటే నేరుగా పార్టీ అధినాయత్వం రంగంలోకి దిగనుంది. ఇందులో భాగంగా ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ఒకరిద్దరు కీలక నేతలతో మంతనాలు సాగించినట్టు తెలుస్తోంది. వైసిపీ , టీడీపీ బలంగా ఉన్న రాయలసీమ, కోస్తా ప్రాంతాల కన్నా ఉత్తరాంధ్రపై ఫోకస్ చేస్తేనే పని ఈజీగా అవుతుందని అధినాయకత్వం నుంచి డైరెక్షన్ వచ్చినట్టు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ సామాజిక వర్గానికి చెందిన నేతలు ఎక్కువ మంది ఉండటం కూడా ఆ పార్టీకి కలిసి వచ్చే అంశంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఉత్తరాంధ్రతోపాటే గోదావరి జిల్లాల నుంచి కూడా నేతలను తమ పార్టీ వైపు ఆకర్షించే పనిలో పడింది బీఆర్ఎస్. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్ర శేఖర్ ఆదివారం రాజమండ్రిలో పర్యటించారు. ముఖ్యంగా తన సొంత సామాజిక వర్గానికి చెందిన కాపులను గోదావరి జిల్లాల్లో పార్టీని ఆదరించేలా ఆకట్టుకోవాలని భావిస్తున్నారు. చాలా మంది బీఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని త్వరలోనే వాళ్లంతా క్యూ కడతారని చెబుతున్నారు. అదే ధీమాతో తమ పార్టీ రానున్న ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాల్లోనూ పోటీ చెయ్యడం ఖాయమంటున్నారు తోట చంద్ర శేఖర్.

# విశాఖలో మరో టూరిస్ట్ స్పాట్...

**విశాఖపట్టణం:**

స్మార్ట్ సిటీ వైజాగ్‌లో మరో టూరిస్ట్ ఎట్రాక్షన్ రెడీ అయింది. ఇండియన్ నేవీలో 32 ఏళ్ల పాటు సేవలందించిన సి హరియర్ యుద్ధ విమానాన్ని మ్యూజియంగా మార్చి ఆర్కే బీచ్‌లో సందర్శకుల కోసం సిద్ధం చేశారు. దీని కోసం దాదాపు 8 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది ప్రభుత్వం. బ్రిటిష్ ఏరో స్పేస్ నుంచి భారత ప్రభుత్వం కొన్న సీ -హారియర్ విమానం మన నౌకాదళంలోని ఐఎన్ఎస్ హంసలో ఏవియేషన్ విభాగంలో పని చేసింది. 2016లో దీనిని సర్వీస్ నుంచి తప్పించారు. దీన్ని ఏపీ ప్రభుత్వం ఎఓఖీఅం ద్వారా ఈ విమానాన్ని వైజాగ్‌కు రప్పించి టూరిస్టుల కోసం మ్యూజియంగా మార్చింది. విశాఖలోని కురుసుర సబ్ మెరైన్ మ్యూజియంకు ఎదురుగా ఈ మ్యూజియం సిద్ధమైంది. ఇంతకుముందు రాజీవ్ స్మృతి భవన్‌గా పిలిచే భవనంలోనే ఈ మ్యూజియంను ఏర్పాటు చేశారు. దీనిలో విమానంతో పాటు ఒక సిమ్యులేటర్‌ను కూడా సిద్ధం చేశారు. దీనిని కూడా గోవాలోని హంస నేవల్ బేస్ నుంచి రప్పించారు. ఇందులోకి వెళ్లిన సందర్శకులకు సరికొత్త అనుభూతి కలగ నుంది. స్వయంగా యుద్ధ విమానంలో ప్రయాణిస్తున్న ఫీలింగ్‌ను కలిగేలా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఈ ఏర్పాటు పూర్తి అయి చాలాకాలం అయింది. వైజాగ్‌లో జరుగుతున్న వరుస సదస్సుల కారణంగా సీ -హారియర్ మ్యూజియం ప్రారంభోత్సవం లేటు అవుతూ వస్తుంది. ప్రస్తుతం అవన్నీ పూర్తి అవడంతో ఈ నెలలోనే ఈ మ్యూజియంను ప్రారంభించనున్నారు. ఈ మ్యూజియం కచ్చితంగా వైజాగ్ వచ్చే టూరిస్టులకు ప్రత్యేకమైన అనుభూతిని ఇవ్వడం గ్యారెంటీ అంటున్నారు అధికారులు. విశాఖలోని ఆర్కే బీచ్‌లో ఇప్పటికే ఉన్న కురుసురా సబ్ మెరైన్, ుజ -142 విమానం మ్యూజియం, నేవీ అమరవీరుల స్మారక స్థూపంతో ప్రస్తుతం రెడీ అయిన సీ -హారియర్ విమాన మ్యూజియంను కలిపి సబ్‌మెరైన్ మ్యూజియం కాంప్లెక్స్‌గా డెవలప్ చేస్తుంది ఎఓఖీఅం. ముందుగా వీటన్నింటికీ కలిపి అండర్ గ్రౌండ్ పార్కింగ్ ఏర్పాటు చెయ్యాలని భావించినా స్థానికుల నుంచి తీవ్ర అభ్యంతరాలు రావడంతో ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు అధికారులు. నిజానికి ఈ మ్యూజియం పనులు గత మే నెలలోనే పూర్తి అవుతాయని అధికారులు చెప్పినా ఆ పనులు చాలా లేటయ్యాయి. ఏడాది ఆలస్యంగా రెడీ అయినా.. ఒకసారి మ్యూజియం ఓపెన్ అయితే పబ్లిక్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ ఖాయం అని లెక్కలు వేస్తున్నారు ఎఓఖీఅం సిబ్బంది.

# మాగంటి స్థానంలో కొత్త నేత

**ఏలూరు:**

ఈసారి ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం టిక్కెట్‌ను మాగంటి బాబుకు ఇచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయంటు న్నారు. చంద్రబాబు పార్లమెంటు సీట్ల విషయంలో కొన్ని ప్రత్యేకతలను పాట ిస్తారు. రిజర్వడ్ స్థానాలతో పాటు జనరల్ పార్లమెంటు నియోజకవర్గాల్లో ఆర్థికంగా బలమైన నేతలకే సీట్లు కేటాయిస్తుండటం ఆనవాయితీగా వస్తుంది. పార్టీపై నిధుల భారం పడకుండా ఆ జాగ్రత్తలయితే ఎక్కువ చోట్ల తీసుకుంటారు. వీలుకాని చోట్ల తప్పనిసరి పరిస్థితుల్లో సామాజికవర్గంలో బలమైన అభ్యర్థులను బరిలోకి దింపుతారు. అది చంద్రబాబుకు కొత్తేమీ కాదు. అలవాటు. ఈసారి కూడా చంద్రబాబు పార్టీ టీడీపీ నిధుల లేమితో కొంత ఇబ్బంది పడుతుంది.బీజేపీతో పొత్తు పెట్టుకుంటే తప్ప పెద్ద స్థాయిలో నిధులు సమకూర్చుకునే అవకాశాలు కూడా లేవు. అందుకే బీజేపీతో సయోధ్యతో చంద్రబాబు 2019 ఎన్నికల నాటి నుంచి వ్యవహరిస్తున్నారు. ఇక ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి వచ్చే సరికి మాగంటి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు ఈసారి చంద్రబాబు పక్కన పెడతారంటున్నారు. మాగంటి కుటుంబానికి ఇక ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక ప్రత్యేకత ఉంది. ఆయన తండి దగ్గర నుంచి ఆయన వరకూ రాజకీయాల్లో కొనసాగారు. 1998 ఎన్నికల్లో ఏలూరు ఏంపీగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మాగంటి బాబు 2009లో టీడీపీ తరుపున పోటీ



చేసి ఓటమిపాలయ్యారు. తిరిగి 2014లో అదే స్థానం నుంచి గెలిచారు. 2019లో ఓటమి పాలయ్యారు. అయితే మాగంటి కుటుంబంలో వరస విషాదాలు చోటు చేసుకోవడంతో కొంత పార్టీ కార్యక్రమాలకు దూరమైనా ఇటీవల యాక్టివ్ అయ్యారు. అయితే ఎక్కువ మంది శాసనసభ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు మాగంటి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. మాగంటి బాబుకు అన్ని నియోజకవర్గాల్లో పరిచయాలుండటం, అధినేతతో నేరుగా పరిచయాలు ఉండటంతో తమకు నిధుల విషయంలో అన్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. ఏదో నామమాత్రంగా నిధులు ఇచ్చి తమను వదిలేస్తారని భావించి అధినాయకత్వంపై మాగంటి బాబుకు ఈసారి ఏలూరు పార్లమెంటు టిక్కెట్ ఇవ్వవద్దంటూ చంద్రబాబు వద్ద మొరపెట్టుకుంటున్నారని తెలిసింది. కొత్త అభ్యర్థిని ఎంపిక చేయాలని కోరుతున్నారని చెబుతున్నారు. చంద్రబాబు కూడా మాగంటి బాబు అభ్యర్థిత్వం విషయంలో కొంత తర్జన భర్జన పడుతున్నట్లు తెలియవచ్చింది. మాగంటి బాబు బలహీనమైన అభ్యర్థి అని సర్వేల్లో రావడం, ఎక్కువ మంది శాసనసభ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు వ్యతిరేకిస్తుండటంతో కొంత ఆలోచనలో పడ్డారంటున్నారు. కొత్త నేత కోసం చంద్రబాబు అన్వేషిస్తున్నారు. మాగంటి కుటుంబం నుంచే కొత్త నేతను ఎంపిక చేసినట్లు చర్చ జరుగుతుంది. మాగంటి బావమరిది కొమ్మారెడ్డి రాంబాబుకు టిక్కెట్ ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. విశాఖలో స్థిరపడిన రాంబాబు ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఆయనకు టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. కొమ్మారెడ్డి రాంబాబు అయితే తమకు అభ్యంతరం లేదని నియోజకవర్గ ఇన్‌ఛార్జులు కూడా చెబుతున్నారట. పారిశ్రామికవేత్త కావడంతో తాము ఆశించిన నిధులను ఆయన నుంచి రాబట్టవచ్చని భావిస్తు న్నారు. 2019 ఎన్నికల్లోనూ తెలుగుదేశం పార్టీకి నిధులు అత్యధికంగా ఇచ్చిన వారిలో కొమ్మారెడ్డి రాంబాబు ఒకరు. అయితే ఆయన తర్వాత ఎలాంటి ప్రతిఫలం పొందకపోవడంతో ఏలూరు టిక్కెట్ ఇవ్వాలన్నది చంద్రబాబు ఆలోచన. మాగంటి బాబును పక్కన పెట్టి ఆయనకే టిక్కెట్ ఇస్తారన్న ప్రచారం పశ్చిమ గోదావరి జిల్లాలో జరుగుతుంది. కానీ ఇద్దరూ సొంత బావబామ్మర్దులే కావడంతో మాగంటి బాబు సీటు తనకే గట్టిగా సీటు కావాలని పట్టుపడితే మాత్రం కొమ్మారెడ్డి రాంబాబు పోటీ చేయనని కూడా చెప్పే అవకాశాలు లేకపోలేదు. అయితే మాగంటి కుటుంబంపై సానుభూతి ఉండటంతో చంద్రబాబు చివరి నిమిషంలో మనసు మార్చుకుంటారా? లేక ఆర్థికంగా బలమైన నేత కొమ్మారెడ్డి రాంబాబును ఎంపిక చేస్తారా? అన్నది చూడాల్సి ఉంది.

## బీఆర్ఎస్ వేడుకల్లో అపశృతి

## ఒకరు మృతి..ఆరుగురికి తీవ్రగాయాలు

**ఖమ్మం**

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో విషాదం నెలకొంది. బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో నేతలు బాణాసంచా పేల్చారు. బాణాసంచా పడడంతో గుడిసెకు నిప్పు అంటుకుంది. గుడిసెలోని గ్యాస్ సిలిండర్ పేలడంతో స్పాట్లో ఒకరు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.

## రాజీనామాకు రెడీ-పీతల మూర్తి యాదవ్

**విశాఖపట్నం**

తాను బ్లాక్ మెయిలింగ్, బెదిరింపులు, అవినీతికి పాల్ప డినట్టు రుజువు చేస్తే కార్పొరేటర్ పదవికి రాజీనామా చేస్తా నని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ స్పష్టం చేశారు.గత నెల రోజులుగా జీ-20 సదస్సు పేరు తో జీవీఎం సీ లో జరుగుతున్న అవినీతిని జనసేన పార్టీ ద్వారా బయటపెడుతున్నామన్నారు.సుమారు 100 కోట్లకు పైబడి అవినీతి జరిగిందని, కాబట్టే జీవీఎంసీ కమిషనర్ ఏకచత్రాధిపత్యంగా నిర్ణ యాలు తీసుకొని, కౌన్సిల్లో కనీసం ఆమోదం పొందలేదన్నారు.ఈ విష యాలన్నీ బయట పెడుతున్నాననే, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన తన ను, కౌన్సిల్ను అవమానించేలా కమి షనర్ రాజాబాబు కామెంట్స్ చేస్తున్నారని మండి పడ్డారు. జీవీఎంసీ కమిష నర్, మేయర్, షాడో మేయ ర్లు కలిపి 160కోట్లను జీ-20 సదస్సు సందర్భంగా విశాఖ సుందరీకరణకు, మౌలిక వసతులకు ఖర్చు పెట్టినట్టు ప్రెస్ మీట్ పెట్టి చెప్పారన్నారు.

## స్టీల్ ప్లాంట్ పై మాట్లాడే హక్కు బిఆర్ఎస్ కు లేదు

## కెసిఆర్ పై నిప్పులు చెరిగిన బీజేపీ మాధవ్

**విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం మాట్లాడే హక్కు బిఆర్ఎస్ పార్టీ కి లేదని బిజెపి రాష్ట్ర ప్రధన కార్యదర్శి మాధవ్ అన్నా రు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అరాచక పాలనా చేస్తూ ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ను ప్రగతి పథం లో నడిపిస్తాను అంటే నమ్మే పరిస్థితిలో ఇక్కడి ప్రజలు లేరు. 5 లక్షల కోట్లు అప్పుల ఉబిలో ఉండి స్టీల్ ప్లాంట్ ను రక్షిస్తానని అన డం హాస్యాపదం అన్నరు. బిఆర్ఎస్ పార్టీ ఆంధ్ర రాష్ట్రం లో ప్రవేశించడానికే రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెబు తుందని తెలంగాణ విభజన సమయం కేసిఆర్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ఇప్పటికి మర్చిపో లేదని ఆయన , కేసీఆర్ ఆంధ్ర రాష్ట్రం లో అడుగుపెట్టాలంటే ముందుగా క్షమాపణ చెప్పాలని అన్నారు.

## మహిళ మృతదేహం లభ్యం

**రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో గుర్తు తెలియని మహిళ మృతదేహం కలకలం రేపింది. దుండగులు గోనె సంచిలో మహిళ మృతదేహం ప్యాకింగ్ చేసి పడేసారు. దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకుసమాచారం ఇచ్చారు.. దాంతో పహాడీ షరీఫ్ పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. మూడు రోజుల క్రితం మహిళ మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. రేప్ చేసిన తరువాత హత్య చేసినట్లు అనుమానాలు వున్నాయి. .

## పేపర్ లీకేజ్ పై ఈ డి దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్**

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ పై కొనసాగుతున్న ఈడి దర్యాప్తు ముమ్మరం అయింది. టీఎస్పీఎస్సీ ఉద్యోగులు శంకర్ లక్ష్మి ,సత్యనారాయణను ఈడి ప్రశ్నించనున్ఆరు. సిట్ కేసులో కీలక సాక్షిగా టిఎస్పిసి ఉద్యోగి, శంకర్ లక్ష్మి వున్న సంగతి తెలిసిందే. ప్రవీణ్, రాజశేఖర్ స్టేట్మెంట్ రికార్డ్ చేసేందుకు అనుమతి కోరుతూ ఈడి పిటీషన్ కోర్టులో దాఖలు చేసింది. విదేశాల నుంచి వచ్చి పరీక్ష రాశారని అభియోగాల పై ఈడి విచారణచేస్తోంది. హవాలా రూపంలో నగదు చేతులు మారినట్లు గుర్తించారు. కేసు వివరాల కోసం ఇప్పటికే అధికారులకు ఈడీ లేఖ రాసింది.

## ఏపీని ఆగం చేసిన వైకాపా, టీడీపీలు

**సంగారెడ్డి**

ఢిల్లీల ఉన్నోళ్లు మనల్ని నూకలు బుక్కమని ఎగతాళి చేశారు. తెలంగాణ ప్రజలంతా కలిసి ఢిల్లీల ఉన్నోడికి మనం నూకలు బుక్కియ్యాలని మంత్రి హరీష్ రావు అన్నారు.
త్యాగాల పునాదులు పార్టీ బీఆర్ఎస్. తెలంగాణను తాకట్టు పెట్టె పార్టీలు బిజెపి, కాంగ్రెస్. మంత్రి కారుమురికి హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. నిన్న మాట్లాడిన మాటలకు ఓ మంత్రి ఎగెరిగిరి పడుతున్నారు. మీ దగ్గర ఏమున్నది అని అంటున్నారు. మా దగ్గర ఉన్నాయి చెప్పమంటే దునియా చెబుతాం. మీ దగ్గర ఎమున్నాయి. ఆనాడు ప్రత్యేక హోదా కావాలని అన్నారు...ఇప్పుడేమో అడగరు. ప్రత్యేక హోదా కేంద్రం ఎగబెట్టిన ఎం అడగరు. అధికారంలా ఉన్న వాళ్ళు అడగరు...ప్రతిపక్షంలా ఉన్నవాళ్లు ప్రశ్నించరు. విశాఖ ఉక్కును తుక్కుకి అమ్మిన ఎవ్వరు అడగరు. ప్రజలను గాలికి వదిలేశారు.. మీ ప్రయోజనాలు చూసుకుంటున్నారు. వైకాపా, , ప్రతి పక్ష టీడీపీ రెండు పార్టీలు కలిసి ఏపీని ఆగం చేశాయని అన్నారు

# గురుకులాల్లో ఖాళీల భర్తీకి ఓటీఆర్

**హైదరాబాద్:**

తెలంగాణలోని గురుకులాల్లో ఖాళీల భర్తీకి సంబంధించిన వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) ప్రక్రియ ఏప్రిల్ 12 నుంచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను గురుకుల నియామక బోర్డు సిద్ధం చేసింది. ఓటీఆర్ నమోదు ద్వారా వచ్చే నంబరుతో నోటిఫికేషన్ల వారీగా అర్హత కలిగిన పోస్టులకు నేరుగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తోంది. గురుకుల పోస్టులకు ఓటీఆర్ సదుపాయం ఏప్రిల్ 12 నుంచి అందుబాటులోకి రానుంది. ఈ మేరకు గురుకుల నియామక బోర్డు టెస్టింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంతో పాటు సాంకేతిక లోపాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. ఓటీఆర్ నమోదు చేస్తేనే పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత లభిస్తుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు ఎక్కువ సమయం వేచిచూడకుండా వెంటనే ఓటీఆర్ నమోదు పూర్తిచేయాలని గురుకుల బోర్డు వర్గాలు వెల్లడించాయిఉపాధ్యాయ బోధన విద్యార్హత కలిగిన అభ్యర్థులకు తాము చదివిన డిగ్రీ, పీజీ కోర్సుల మేరకు ఒకటి కన్నా ఎక్కువ పోస్టులు బోధించేందుకు అర్హత కలిగి ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రతిపోస్టుకు దరఖాస్తు చేసేందుకు వ్యక్తిగత వివరాలు నమోదు చేయాల్సి రావడం, తప్పులు దొర్లితే సవరణలకు బోర్డు కార్యాలయం చుట్టూ తిరగాల్సి రావడం లాంటి సమస్యల్ని అధిగమించడానికి.. దరఖాస్తు ప్రక్రియను సరళం చేసేందుకు బోర్డు ఓటీఆర్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ఓటీఆర్‌లో రిజిస్టరు అయిన తరువాత రిజిస్ట్రేషన్ నంబరుతో విద్యార్హతల మేరకు బోర్డు జారీ చేసిన నోటిఫికేషన్లలో సబ్జెక్టుల వారీగా నేరుగా దరఖాస్తు చేసుకునేందుకు వీలవుతుందిగురుకుల నియామక బోర్డు నిర్వహించే పరీక్ష ఫీజులు పెంచడం లేదని ఇప్పటికే బోర్డు వర్గాలు స్పష్టం చేశాయి. గతంలో మాదిరిగానే ఫీజులు ఉంటాయని వెల్లడించాయి. గత ఉద్యోగ ప్రకటనల సమయంలో దరఖాస్తు ఫీజు రూ.1,200గా, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ.600గా నిర్ణయించారు. ఒక్కో అభ్యర్థి రెండు.. అంతకన్నా ఎక్కువ పోస్టులకు అర్హతలు కలిగి ఉంటున్నారు. ఈ లెక్కన అభ్యర్థి పరీక్ష ఫీజు కింద భారీగా చెల్లించాల్సి వస్తోంది. రెండు టీజీటీ పోస్టులకు దరఖాస్తు చేయాలన్నా సాధారణ అభ్యర్థులు రూ.2,400వరకు, రిజర్వుడు అభ్యర్థులు రూ.1,200 చెల్లించాల్సి వస్తోంది. బోర్డులు వసూలు చేస్తున్న ఫీజులు ఎక్కువగా ఉండటంపై నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ వసూలు చేస్తున్న ఫీజులు తక్కువగా ఉంటున్నాయి. కమిషన్ ఒక్కో నోటిఫికేషన్‌కు రూ.200 దరఖాస్తు ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేస్తోంది. పరీక్ష ఫీజు రూ.120గా నిర్ణయించినప్పటికీ తెలంగాణ నిరుద్యోగులు, రిజర్వుడు వర్గాలకు ఈ ఫీజు నుంచి మినహాయింపు ఉంది. కానీ గురుకుల బోర్డు ఫీజులు ఎక్కువగా ఉన్నాయని నిరుద్యోగులు పేర్కొంటున్నారు. గురుకుల నియామక ఫీజుల్లో రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.గురుకుల జూనియర్ కాలేజీల్లో పోస్టులు, డిగ్రీ కాలేజీల్లో పోస్టుల భర్తీకి ఏప్రిల్ 17 నుంచి మే 17 వరకు, పీజీటీ పోస్టులకు ఏప్రిల్ 28 నుంచి మే 27 వరకు, మిగతా పోస్టులకు ఏప్రిల్ 24 నుంచి మే 24 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.తెలంగాణ గురుకులాల్లో 9,231 ఉద్యోగాల భర్తీకి ఏప్రిల్ 6న నోటిఫికేషన్లు వెలువడిన సంగతి తెలిసిందే. గురుకుల విద్యా సంస్థల నియామక బోర్డు మొత్తం 9 నోటిఫికేషన్లు విడుదల చేసింది. గురుకులాల్లో ఖాళీలకు సంబంధించి అత్యధికంగా టీజీటీ పోస్టులు 4020 ఉన్నాయి. ఆ తర్వాత అత్యధికంగా జూనియర్ కళాశాలల్లో 2008 లెక్చరర్ పోస్టులు, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టులు ఉన్నాయి. ఇక గురుకుల పాఠశాలల్లో 1276 పీజీటీ పోస్టులు ఉన్నాయి. వీటి తర్వాత డిగ్రీ కాలేజీల్లో 868 డీఎల్, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టులు ఉన్నాయి. వీటితోపాటు 434 లైబ్రేరియన్ పోస్టులు, 275 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు, 134 ఆర్ట్స్ టీచర్ పోస్టులు, 92 క్రాఫ్ట్ టీచర్ పోస్టులు, 124 మ్యూజిక్ టీచర్ పోస్టులు ఉన్నాయి.

# మోదీ హైదరాబాద్ వచ్చినా ఎక్కడా కనిపించని రాములమ్మ..

## రాష్ట్ర, కేంద్ర నాయకత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై తీవ్ర అసంతృప్తి



**హైదరాబాద్ :**

మాజీ ఎంపీ విజయశాంతి అలియాస్ రాములమ్మ బీజేపీలో తీవ్ర అసంతృప్తిగా ఉంటున్నారా..? కేంద్రంలోని మోదీ సర్కార్, రాష్ట్ర నాయకత్వం పనులు రాములమ్మకు రుచించడం లేదా..? ఇందుకు చాలా కారణాలే ఉన్నాయా..? తన సేవలను సరైన రీతిలో వినియోగించుకోవట్లేదని భావనతో ఆమె ఉన్నారా..? కాంగ్రెస్‌ను కాదనుకొని వచ్చి కాషాయ తీర్థం పుచ్చుకున్న విజయశాంతి కమలనాథుల పాలి'ట్రిక్స్'తో సతమతం అవుతున్నారా..? తాజా పరిణామాలను చూస్తే ఇవే అక్షరాలా నిజమనిపిస్తోంది. ఇంతకీ రాములమ్మ ఎందుకింత అసంతృప్తితో రగిలిపోతున్నారు..? ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు వచ్చినా ఆమె ఎందుకు కనిపించలేదు..? అన్నది చర్చనీయంశామైంది.

ఎప్పుడూ నవ్వుతూ, జోరుగా, హుషారుగా ఉంటూ పార్టీ కార్యకర్తలు, ప్రజలతో ఇట్టే కలిసిపోయే రాములమ్మ ఎందుకో సైలెంట్ అయ్యారు. ఏం జరిగిందబ్బా..? అని ఆమె అభిమానులు, కార్యకర్తలు, అనుచరులు ఆలోచనలో పడ్డారు. చాలా రోజులుగా మీడియా ముందుకు రాకపోవడం.. కనీసం పార్టీ కార్యక్రమాల్లో కూడా కనిపించకపోవడంతో అటు మీడియాలో.. ఇటు సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో కథనాలు వస్తున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వచ్చారు. 'వందేభారత్' ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించడంతో పాటు 11వేల కోట్లకుపైగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు కూడా చేశారు. ఇంత పెద్ద కార్యక్రమం జరిగితే రాములమ్మ ఎక్కడా కనిపించలేదు. పోనీ మోదీ టూర్ అనంతరం ప్రధాని చేపట్టిన కార్యక్రమాల గురించి బీజేపీ పెద్దలు మాట్లాడారు కానీ.. ఇక్కడా విజయశాంతి కనిపించలేదు. అయితే విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు రాష్ట్ర, కేంద్ర నాయకత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని తెలుస్తోంది.

మరీ ముఖ్యంగా.. ఓ వైపు కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రయివేటీకరణ అంటూ వార్తలు వస్తుండటం, మరోవైపు సింగరేణిలోని నాలుగు బొగ్గు బ్లాకులకు మరోసారి వేలం పెట్టడంపై రాములమ్మ అసంతృప్తిగా ఉన్నారట. సింగరేణిని ప్రైవేటీకరణను చేసే కుట్రలకు తెరలేపిందని బీఆర్ఎస్ ప్రభుత్వం, సింగరేణి కార్మికులు నిరసనలు, ఆందోళనలు చేపడుతున్నారు. తెలంగాణకు పెద్దగా చేసిందేమీ లేకపోగా.. ఉన్నవాటిని ఇలా ప్రైవేటీకరణ చేయడమేంటి..? సింగరేణ మీద లక్షలాది కార్మికుల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్న విషయం తెలిసిందే. కేంద్రం నిర్ణయాన్ని కార్మిక లోకం తీవ్రంగా వ్యతిరేకిస్తుండటం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ఈ ప్రాంత ప్రజల కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిన నాయకురాలిగా విజయశాంతి కార్మికుల వైపే నిలబడటం న్యాయం అని గట్టిగా నిర్ణయించుకున్నారట. అందుకే మోదీ సభకు దూరంగా ఉండి తన అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

కాషాయ కండువా కప్పుకున్నాక బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా రాములమ్మకు అధిష్ఠానం పదవి ఇచ్చింది. అయితే ఆ పదవి పెద్దగా ప్రాధాన్యత లేనిదని ఆమె భావిస్తున్నారట. అంతేకాకుండా తెలంగాణలో తన సేవలను సరిగ్గా వినియోగించుకోలేదని చాలా రోజులుగా అసంతృప్తితో ఉన్నారని టాక్ నడుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో తనకు మంచి విలువ, ప్రాధాన్యత ఉన్నప్పటికీ బీజేపీలో చేరిన రాములమ్మ కాషాయ పార్టీలో పరిస్థితులు అస్సలు నచ్చట్లేదట. ఆ మధ్య పార్టీ రాష్ట్ర నాయకత్వం తన పట్ల చూపుతున్న ఓ విధమైన అలసత్వమో, నిర్లక్ష్యమో మొత్తానికి తెలియదు కానీ, పార్టీ రాష్ట్ర నాయకత్వంపై మీడియా వేదికగానే అసంతృప్తిని వ్యక్తం చేశారు. అసలు తనను ఎందుకు మీడియాతో మాట్లాడనివ్వలేదో తెలియదని.. తాను అసంతృప్తిగా ఉన్నానో, లేనో పార్టీ నేతలు క్లారిటీ ఇస్తారని అన్నారు. అయితే రాములమ్మను చూసి అభద్రతగా ఫీలయ్యే వాళ్లు ఎవరు..? అనే విషయానికి మాత్రం ఇంతవరకూ సమాధానం రాలేదు. వాస్తవానికి విజయశాంతి మీడియా ముందుకొచ్చినా రాకపోయినా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులను నిత్యం సోషల్ మీడియా వేదికగా తూర్పారబడుతూ, ప్రజా సమస్యలపై పోరాడుతూనే వస్తున్నారు.

మొత్తానికి చూస్తే.. ఇప్పుడున్న తెలంగాణ బీజేపీలో పరిస్థితులను బట్టి చూస్తే కచ్చితంగా విజయశాంతి తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. విజయశాంతి రాజకీయ ప్రస్తానాన్ని గమనిస్తే... బీజేపీతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆమె తెలంగాణ ఉద్యమంలోకి దిగాక స్థాపించిన తల్లి తెలంగాణ పార్టీని అప్పట్లో టీఆర్ఎస్ పార్టీలో విలీనం చేశారు. కొద్దిరోజుల తర్వాత తనకు గులాబీ బాస్ కేసీఆర్ ప్రాధాన్యతను తగ్గించారని ఆరోపణలు చేశారు. ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని అధిష్ఠానం ఆమెను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత రాములమ్మ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హస్తం పార్టీలో పరిస్థితులు నచ్చక కాషాయ కండువా కప్పుకున్నారు. ఏ పార్టీలోకి వెళ్లినా విజయశాంతికి మాత్రం కష్టాలు తప్పట్లేదనే విషయాన్ని ఇక్కడ అర్థం చేసుకోవచ్చు. బీజేపీలోని తాజా పరిస్థితుల మధ్య రాములమ్మ తన పొలిటికల్ ఫ్యూచర్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

# సమాజంలో ప్రజలు సేవా దృక్పథం తోటి మెలగాలి

## జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి

**బద్వేలు**

బద్వేల్ పట్టణం మైదుకూరు రోడ్ లో బుధవారం ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర స్వచ్ఛమైన త్రాగునీటి నీరు మరియు మజ్జిగ వితరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యి సమాజంలోని వ్యక్తులు ,ప్రజలు కొంత సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు వార్తా రిపోర్టర్ రమణ ఆధ్వర్యంలో వేసవికాలం రెండు నెలలపాటు బద్వేల్ ప్రాంతం పట్టణ ప్రజలకు మరియు గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఎండ వేడిని తట్టుకునే విధంగా వారికి ప్రత్యేకంగా నీరు మరియు మజ్జిగ అందుబాటులో ఉండే విధంగా పంపిణీ చేస్తూ ఎంతో మంది ఈ కార్యక్రమంలో



భాగస్వామ్యమై అందరి సహాయ సహకారంతోటి నడవడం మంచి శుభ పరిణామం అని ఎలాంటి గొప్ప పుణ్య కార్యక్రమమును రానున్న కాలంలో మరింత మంది ఇలాంటి కార్యక్రమాలకు నాంది పలికి సమాజ శ్రేయస్ కోసం పాటుపడాలని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బద్దెన కళా పీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివరెడ్డి ,ఆర్యవైశ్య వ్యాపారులు ప్రముఖులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో వర్షం వస్తే ఇళ్లపైకి నీళ్లొస్తాయి

## హరీష్‌కు కారుమూరి కౌంటర్

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో పాలనపై తెలంగాణ మంత్రి చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఏపీలో పరిస్థితులకి, తెలంగాణలో పాలనకి జమీన్ ఆస్మాన్ ఫరక్ (భూమికి ఆకాశానికి ఉన్నంత తేడా) ఉందని ఆయన చేసిన వ్యాఖ్యలపై ఏపీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మండిపడ్డారు. మంత్రి హరీష్ రావు దౌర్భాగ్యపు మాటలు మానుకోవాలని సూచించారు కారుమూరి. హరీష్ రావు టైం చూసుకొని ఏపీ వచ్చే ఇక్కడ ఏం జరుగుతుందో చూపిస్తామన్నారు. తెలంగాణ స్కూళ్లకు, ఏపీలో బడులకు తేడాగా గమనించాలన్నారు. హైదరాబాద్‌లో వర్షాలు వస్తే ఇళ్లపైకి నీళ్లు వస్తాయని ఎద్దేవా చేశారు.అన్ని సౌకర్యాలతో వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా తగలేసుకున్నారో ప్రజలు, ప్రతిపక్షాలే చెబుతున్నాయన్నారు కారుమూరి. ఒక్క హైదరాబాద్‌లో రోడ్లు వేస్తే సరిపోదని... రాష్ట్రమంతా అభివృద్ధి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఓట్లు వేసిన వారికే తెలంగాణలో లబ్ధికలిగిస్తున్నారని... ఆంధ్రప్రదేశ్ అన్ని వర్గాలకు ప్రయోజనం కలిగిస్తున్నామన్నారు. తాము చేసిన అభివృద్ధి మూలంగానే దేశంలోనే నెంబర్ వన్ పొజిషన్‌లో ఉన్నామన్నారు. సంగారెడ్డి భవన్ నిర్మాణ కార్మికుల సంక్షేమ భవన నిర్మాణానికి మంత్రి హరీశ్ రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన ఎలా ఉందో అక్కడి నుంచి తెలంగాణకు వచ్చి స్థిరపడిన కార్మికులకు బాగా తెలుసని హరీశ్‌రావు అన్నారు. అందుకే ఏపీలో ఓటు రద్దు చేసుకుని తెలంగాణలో నమోదు చేసుకోవాలని వారికి సూచించారు.తెలంగాణ కోసం, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామి అయ్యే ప్రతి కార్మికుడు రాష్ట్రంలో అంతర్భాగమే అని హరీశ్ రావు అన్నారు. ఎంతో మంది ఇతర రాష్ట్రాల వాళ్లు వచ్చి తెలంగాణలో స్థిరపడ్డారని, ఆంధ్ర ప్రాంతం నుంచి కూడా చాలా మంది వచ్చారని హరీశ్ రావు గుర్తు చేశారు. ఏపీ నుంచి వచ్చిన వారు అప్పుడప్పుడూ సొంతూరికి వెళ్లినప్పుడు అక్కడి రోడ్లు, ఆస్పత్రుల పరిస్థితి ఏలా ఉంటుందో మీకు తెలియదా? అని అడిగారు. "అంత తేడా ఉన్నప్పుడు మరి మీకు అక్కడ ఓటెందుకు? అక్కడ బంద్ చేసుకొని ఇక్కడ నమోదు చేసుకోండి. మీరు కూడా మావాళ్లే" అని హరీశ్ రావు మాట్లాడారు. ఒక చోటే ఓటు పెట్టుకోండి.. గదీ తెలంగాణలోనే పెట్టుకోండి అని హరీశ్ రావు కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఒక ఎకరం విస్తీర్ణంలో రూ.2 కోట్ల ఖర్చుతో కార్మిక భవనాలను నిర్మిస్తామని చెప్పారు. మేడే రోజున వీటికి శంకుస్థాపన చేస్తామని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి ఒక్కరూ ప్రయోజనాలు పొందడానికి వీలుగా భవన నిర్మాణ కార్మిక మండలిలో మెంబర్ షిప్ తీసుకోవాలని ఆయన సూచించారు.తెలంగాణలో వ్యవసాయ మోటార్ల దగ్గర మీటర్లు పెట్టకపోవడంతో కేంద్ర ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలను నిలిపివేసిందని హరీశ్ రావు అన్నారు. అదే ఏపీలో మోటార్ల దగ్గర మీటర్లు పెట్టి ఆ ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు తెచ్చుకుందని ఆరోపించారు. ఏపీకి, తెలంగాణకు ఉన్న తేడా ఇదేనని చెప్పారు.

# లీకేజీ విషయంలో బండి కుట్రలు చేస్తున్నారు

**హైదరాబాద్**

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ పై కేటీఆర్ స్పష్టంగా చెప్పారు. 2014 నుండి సీఎం కేసిఆర్ పలు మార్లు మోడీ నీ కలిసి అడిగారు. కేటీఆర్ కూడా కేంద్రాన్ని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారని ఎంపి మాలోత్ కవిత గుర్తుచేసారు. బుధవారం ఆమె మీడియాతో మట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అదానీ కి లాభం చేకూర్చే విధంగా చర్యలు చేస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థలు బలోపేతం కోసం కేసిఆర్ కృషి చేస్తున్నారు. బయ్యారం ఉక్కు గురించి ఒక్క మాట కూడా కాంగ్రెస్ మాట్లాడటం లేదు. బండి సంజయ్ ఎలక్షన్ ముందు రాజకీయాలు చేస్తున్నారు. పేపర్ లీకేజీ విషయం లో బీ ఆర్ ఎస్ పై కుట్రలు చేస్తున్నారు. బైలదిల్ల లో ఉన్న ఉక్కు ను అదానీ కి కట్టబెట్టేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని అన్నారు. బైలాడిల్ల ఐరన్ ఓర్ ఆదానీ కి ఇవ్వకూడదు. కచ్చితంగా బయ్యారం లో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సిందనని అన్నారు.

# అన్నపూర్ణలాంటి రాష్ట్రాన్ని అడుక్కుతినేలా మార్చారు

**చాగలమర్రి**

అన్నపూర్ణ రాష్ట్రంగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ ను వైకాపా ప్రభుత్వం అడుక్కు తినే రాష్ట్రంగా మార్చిందని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. చాగలమర్రి లోని గుంతపాలెం వీధిలో బుధవారం ఆమె ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యాక్షుడు అన్సర్బాషా , మండల కన్వీనర్ నరసింహారెడ్డి ,



టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు , లక్ష్మీనారాయణగౌడ్ , ఓబులేసు, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భగ్గుమంటున్న భానుడు

**మండుతున్న ఎండలతో బయటకు రావాలంటేనే భయపడిపోతున్న ప్రజలు**

**బుధవారం నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలపైనే నమోదవు**

**రాష్ట్ర వ్యాప్తంగా అరెంజ్ అలెర్ట్ జారీ చేసిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం**



**హైదరాబాద్:**

రాష్ట్రంలో భానుడు భగ్గుమంటున్నాడు. రెండు రోజుల వ్యవధిలోనే ఉష్ణోగ్రతలు బాగా పెరిగాయి. మండుతున్న ఎండలతో బయటకు రావాలంటేనే ప్రజలు భయపడిపోతున్నారు. మరోవైపు, బుధవారం నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలపైనే నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే 2-4 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా మరింత పెరిగాయి. దీంతో రాత్రిళ్లు ఉక్కపోత మరింత ఎక్కువకానుంది. అలాగే పగటి పూట ఉష్ణోగ్రతలు కనిష్ఠంగా 39 డిగ్రీల నుంచి గరిష్ఠంగా 42 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉంది. గురువారం 23 జిల్లాలకు అరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆ జిల్లాల్లో అప్రమత్తత హెచ్చరికలను జారీ చేశారు. గురువారం అన్ని జిల్లాల్లోనూ సగటున 38-44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. మధ్య భారతం నుంచి దక్షిణ భారతం వరకు విస్తరించిన ద్రోణి బలహీనపడడంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరిగింది. పశ్చిమ దిశగా వస్తున్న పొడిగాలులతో వాతావరణం వేడెక్కింది.వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. ఒక్కోసారి ప్రాణాలకు ముప్పు కూడా ఏర్పడుతుంది. అలాగే ఇతర వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. కనుక వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలో చమట ఎక్కువ పడుతుంది కనుక సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరూ నాలుగు నుంచి ఐదు లీటర్ల నీటిని తీసుకోవాలి. కూల్‌డ్రింక్ కు బదులు మజ్జిగ, పండ్ల రసాలు తాగడం ఉత్తమం. ఎండ నుంచి ఇంటికి వచ్చిన వారు నిమ్మరసం తాగాలి. వేసవి ఉపశమనం కోసం కర్బూజ, దోసకాయలు, ఇతర పండ్లను తీసుకోవాలి.సాధ్యమైనంత వరకు నల్లటి దుస్తులు ధరించకుండా బాగా వదులుగా ఉండే దుస్తులను ధరించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైతే తప్ప సాధ్యమైనంత వరకు ఇంటి పట్టునే ఉండడం మంచిది. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే ఉదయం 11 గంటలలోపు పని ముగించుకుని ఇంటికి చేరాలి. బయటకు వెళ్లే వారు ఎండ నుంచి రక్షణ కోసం కూలింగ్ గ్లాసెస్, టోపి, హెల్మెట్, గ్లౌజ్ లు వాడాలి. బయటకు వెళ్లే ముందు సన్ స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. మసాలాతో కూడిన ఆహారానికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలి.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## నూతన ఎస్పీగా మేరీ ప్రశాంతి

**ఏలూరు**



ఏలూరు జిల్లా నూతన జిల్లా ఎస్పీగా మేరీ ప్రశాంతి బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో, కొత్తగా ఏర్పడిన జిల్లాలో మొట్టమొదటి మహిళా ఎస్పీగా ఆమె ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా చర్యలు చేపడతానని వెల్లడించారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడడంలోనూ, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపటంలోను ముందుంటాను. చట్టం పరిధిలో పని చేసుకుంటూ వెళుతూ నాకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తానని అమె అన్నారు..

## ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల గుర్తింపు రద్దు చేయండి

**శ్రీకాకుళం**

జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు వేసవి సెలవుల్లో.. అదనపు తరగతుల పేరుతో వేసవి సెలవుల్లో అదనపు తరగతులు నిర్వహిస్తున్నారని ఏపీ స్కూల్స్, కాలేజెస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగు మన్మధరావు శ్రీకాకుళం నుండి ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు తరగతులు నిర్వహించే కాలేజీలపై ఆర్ ఐ ఓ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సరే ఆర్ ఐ ఓ స్పందించి వేసవి సెలవుల్లో అదనపు తరగతులు నిర్వహించే కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని ఆ ప్రకటనలో కోరారు.వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా ఆర్ఐవో పర్యవేక్షణ లోపం కారణంగానే అదనపు తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారము ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలు తప్పనిసరిగా వేసవి సెలవులు ప్రకటించాలని కోరారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

**తిరుపతి:**

భువనేశ్వర్‌కు చెందిన శివం కాండెవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బుధవారం ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందించింది. ఈ సంస్థ తరఫున ప్రతినిధి వై.రాఘవేంద్ర ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని పరిపాలన భవనంలో టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు.

## వైకాపా కరపత్రాలలో అన్నీ తప్పులే

**గూడూరు**

మా నమ్మకం నువ్వే జగన్ అంటూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిస్తున్నారని వాటిలో అన్ని తప్పులే ఉన్నాయని ముందు వాటిని సరిచేసుకోవాలని గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు.గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ నా నమ్మకం నువ్వే జగన్ అంటూ ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిస్తున్నారని వాటిల్లో అనేక తప్పులు ఉన్నాయని వాటిని కూడా చూసుకునే పరిస్థితి ఈ ప్రభుత్వంకి లేదని అన్నారు జన్మభూమి కమిటీలు అవినీతి మాయమంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని గ్రామాల్లో జన్మభూమి కమిటీల ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని ఈరోజు వైసీపీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని వెల్లడించారు ఈ సమావేశం లో నాయకులు బిల్లు చెంచురామయ్య ,శ్రీనివాసులు ,శ్రీధర్ ,అల్లి భాష ,మట్టం శ్రావణి ,భారతి తదితరులు పాల్గొన్నారు .

## మహిళలపై దాడులు పెరిగాయి

**గూడూరు**

తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కళ్యాణి అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నారని తిరుపతి పార్లమెంటరీ మహిళా విభాగం నాయకురాలు మట్టం శ్రావణి వెల్లడించారు
గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు తిరుపతి పార్లమెంటరీ మహిళా విభాగం నాయకురాలు మట్టం శ్రావణి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళలపై దాడులు ఎక్కువైపోయాయని నిన్నటి రోజున టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కళ్యాణి ఇంటిలో ఉండగా పోలీసులు వెళ్లి అక్రమంగా అరెస్టు చేశారని దీన్ని ఖండిస్తున్నామని అన్నారు ఇటీవల చిత్తూరులో మహిళా నాయకులు కార్యకర్తలను అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు స్టేషన్లో ఉంచారని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేయడం మానుకోవాలని కోరారు ఈ సమావేశంలో భారతి ,తదితరులు పాల్గొన్నారు .

# పాస్టర్ అసాంఘిక కార్యకలాపాలు

**అమలాపురం:**

యువతుల పేదరికాన్ని అవకాశంగా మార్చుకుని ఓ పాస్టర్ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు. పాస్టర్ చేతిలో యువతి మోసపోయిందని ఆమె బంధువులు కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి ఫిర్యాదు చేశారు. యువతిని నిమ్మించిన పాస్టర్... ఆమెను గర్భవతిని చేసి ఆపై రహస్యంగా ఓ ఆసుపత్రిలో పురుడు పోయించి ఆ బిడ్డను రూ.10 లక్షలకు అమ్మేశాడని యువతి బంధువులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఘటనపై యువతి ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న పాస్టర్ మాత్రం కొన్ని రోజులుగా అజ్ఞాతంలోకి వెళ్లగా ఈ ఆరోపణల్లో వాస్తవం ఉందని పలువురు చెబుతున్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రులో బెజవాడ హోసన్న అలియాస్ సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి పాస్టర్‌గా కొంతకాలంగా చర్చి నడుపుతున్నాడు. ఇదే గ్రామానికి చెందిన ఓ యువతి చర్చికి వెళ్తుండేది. ఈ యువతికి చిన్నవయసులోనే తల్లి మృతిచెందగా తండ్రి మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో చదువుకుంటూనే పనిచేసుకుని జీవిస్తుంది. ఇదే ప్రాంతంలో పాస్టర్ హోసన్న అలియాస్ సుబ్రహ్మణ్యం నడుపుతున్న చర్చికి వెళ్లేది. ఈ పరిచయంతో యువతికి ఆర్థిక భరోసా కల్పిస్తానని పలు మీటింగ్‌లకు తీసుకెళ్లేవాడు. పాస్టర్ నివాసం ఉంటున్న కాకినాడకు తీసుకెళ్లి ఆమెతో ఇంటి పనులు చేయించుకుని డబ్బులు ఇస్తూ ఉండేవాడని యువతి బంధువులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో యువతి శరీరంలో మార్పులు గమనించామని, ఆమెను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు చెప్పేదని వారు ఆరోపించారు. ఇదిలా ఉంటే అమలాపురంలోని ఓ ఆసుపత్రిలో యువతిని చేర్పించిన పాస్టర్ అక్కడ రహస్యంగా కొందరు సిబ్బంది సాయంతో సిజేరియన్ చేయించాడు. యువతి మగబిడ్డకు జన్మనివ్వగా... ఆ బిడ్డను రూ.10 లక్షలకు అమ్మేశారని యువతి బంధువులు ఆరోపించారు. ఇందులో ఏదో రహస్యం ఉందని పాస్టర్‌పై ఇప్పటికే అంబాజీపేట పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని యువతి బంధువులు కలెక్టర్ వద్దకు వచ్చారు. ఇదే విషయాన్ని ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. బాధితురాలికి ఈ విషయం తెలియదని, బాధితురాలి తండ్రి, పాస్టర్ కలిసి ఈ పనిచేశారన్నారు. పేద వర్గాలకు చెందిన అమ్మాయిలను భక్తి పేరుతో ట్రాప్ చేసి డబ్బులు ఎరవేసి దుర్మార్గాలకు ఒడిగడుతున్న పాస్టర్ పై చర్యలు తీసుకోవాలని యువతి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. పేద మహిళలకు డబ్బు ఆశచూపి ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తున్నారు. నిరుపేద యువతి గర్భం దాల్చడం, పాస్టర్ అడిగనప్పుడల్లా ఆర్థిక సాయం చేయడం వ్యవహారంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా జిల్లా కలెక్టర్‌కు ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేయడంతో పాస్టర్ వ్యవహారశైలిపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద యువతికి, ఆమె తండ్రికి డబ్బు ఎరచూపి సరోగసి చేయించాడని, అందుకే ఆ బిడ్డ ప్రసవం అనంతరం కనపడకుండా చేశారని ప్రచారం జరుగుతోంది. అనధికార సరోగసి విధానం చట్టవిరుద్ధం.. అయితే విచారణలో అసలు నిజాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# ఈడీ విచారణలో భౌతికదాడులు

**న్యూఢిల్లీ**

ఈడీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ విమర్శించారు. విచారణ పేరుతో ఈడీ బెదిరింపులకు పాల్పడుతోందన్నారు. దర్యాప్తు సంస్థ ప్రజల కోసం పనిచేయకుండా బీజేపీ కోసం పనిచేస్తోందని సంజయ్ సింగ్ ఆరోపించారు. విచారణ సందర్భంగా కుటుంబ సభ్యులను ఈడీ భయాందోళనలకు గురిచేస్తోందని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ధికారులు బెదిరింపులకు పాల్పడినట్లు న్యాయస్థానాలకు ఫిర్యాదు చేసినట్లు సంజయ్ సింగ్ తెలిపారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అరుణ్ పిళ్లై కుటుంబ సభ్యులను కూడా ఈడీ బెదిరింపులకు పాల్పడిందని సంజయ్ ఆరోపించారు. సమీర్ మహేంద్రలను, వారి కుటుంబ సభ్యులను ఈడీ ద్వారా బెదిరించారని తెలిపారు.
”విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తి బిడ్డ, తల్లి, కుటుంబ సభ్యులను దర్యాప్తు సంస్థ ఈడీ భయాందోళనకు గురిచేయడమే పనిగా పెట్టుకుంది. ఇటీవలే చందన్ రెడ్డి హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. తనని ఈడీ అధికారులు కొట్టారు, కుటుంబ సభ్యులను బెదిరించారని పిటిషన్లో పేర్కొన్నారు. చందన్ రెడ్డికి రెండు చెవులు వినిపించడం లేదు. ఈడీ విచారణలో భాగంగా థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. ఇవన్నీ ఈడీ ఏ అధికారంతో చేస్తుంది? కొట్టడం ద్వారానే చెవులు వినపడడం లేదని డాక్టర్లు ధృవీకరించారు. అరుణ్ పిళ్లయ్ భార్య, బిడ్డ, కుటుంబ సభ్యులను కూడా భయాందోళనకు గురిచేస్తున్నారు. ఇదే అంశాన్ని న్యాయస్థానానికి లేఖలో వివరించాను. సమీర్ మహేంద్రు భార్యను పిలిచి, ఆమెను, కుటుంబ సభ్యులను ఇలానే భయపెట్టారు. న్యాయస్థానం ముందు సమీర్ మహేంద్రు ఇవన్నీ చెప్పాడు. మరో ఇద్దరిని కూడా ఈడీ అధికారులు బెదిరిస్తున్నారని సమాచారం మాకుంది. గౌరవ న్యాయస్థానం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి. మాగుంట రాఘవ రెడ్డి కూడా ఇదే చెప్పాడు. రాజకీయనేతల పేర్లు చెప్పాలని భయాందోళనకు గురిచేస్తున్నారని అన్నాడు.” అని సంజయ్ సింగ్, ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ విచారణలో భాగంగా భౌతికదాడులు చేస్తోంది. అధికారులతో పాటు ఈడీ కార్యాలయంలో ఎవరెవరు ఉంటున్నారు? చందన్ రెడ్డి చెప్పిన అంశం హైకోర్టులో ఉంది. మనీష్ సిసోడియా పీఎస్ రింకుకు ఫోన్ చేసి ఈడీ కార్యాలయానికి రావాలని పిలుస్తున్నారు. చట్టంలో స్పష్టంగా ఉంది.. నోటీసు ఇచ్చి పిలవాలని. ఫోన్ చేసి రా.. వచ్చి, పొద్దున నుంచి సాయంత్రం వరకు ఆఫీసులో కూర్చుని వెళ్లు అని చెప్తున్నారు. బిడ్డ కాలేజీకి ఎలా వెళ్తుందో చూస్తా అని ఈడీ అధికారులు ఎలా బెదిరిస్తారు? ఎనిమిదేళ్లలో ఈడీ 3000కు పైగా కేసులు నమోదు చేస్తే, అందులో శిక్షపడ్డవి కేవలం 0.5% మాత్రమే. నాకు ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు. ఈడీ అధికారులకు చెప్తున్నా..ఈ అంశాన్ని పార్లమెంట్ ముందుకు తీసుకువెళ్తా. అసలు లిక్కర్ స్కామే లేదు. పాయింట్ బ్లాంకులో గన్ పెట్టి అబద్ధాలు చెప్పిస్తున్నారు. ఢిల్లీ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే లిక్కర్ పాలసీలో స్కామ్ జరిగిందని అసత్య ఆరోపణలు చేస్తున్నారు.- సంజయ్ సింగ్, ఆప్ ఎంపీ

# మార్గదర్శిలో అక్రమాలన్నీ నిజమే

**విజయవాడ**

మార్గదర్శి చిట్ ఫండ్స్ లో అక్రమాలు జరిగాయని సీఐడీ ఏడీజీ సంజయ్ తెలిపారు. చిట్ ఫండ్ చట్టం-1982 ను ఉల్లంఘించినట్లు పేర్కొన్నారు. చిట్ చందాదారుల డబ్బులను అక్రమంగా దారి మళ్లించారని ఢిల్లీలోని మీడియా సమావేశంలో వెల్లడించారు. చట్ట ఉల్లంఘనలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం ఊరుకోదని చెప్పుకొచ్చారు. సర్కారు చేతులు ముడుచుకొని కూర్చుంటే అనేక మంది ప్రజలు నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. అయినా ఎవరో వచ్చి పిర్యాదు చేస్తే తప్పు.. చట్ట ఉల్లంఘనలపై చర్యలు తీసుకోకుండా ఉండడం సరికాదన్నారు. అలా చేస్తే లక్షలాది మంది అమాయక ప్రజలు నష్టపోతారని వివరించారు. మార్గదర్శిలో మనీ లాండరింగ్ నిధుల మళ్లింపు జరిగిందని సంజయ్ చెప్పుకొచ్చారు. మార్గదర్శి చిట్స్ వ్యాపారంలో అనేక నిబంధనలను ఉల్లంఘించిందని, ఇప్పుడు అవే అక్రమాలు బయటపడుతున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం రాజమండ్రిలో మార్గదర్శి వ్యవహారంపై ఆయన మీడియాతో మాట్లాడారు. మార్గదర్శి నిబంధనలను ఉల్లంఘించిందనే విషయాన్ని తాను ఏనాడో చెప్పానని నష్టాల్లో నడుస్తోందని కూడా చెప్పానని దానిపై ఆ సంస్థ ద్వారా తప్పులు బయటకు తీసినందుకు తనపై రామోజీరావు కేసులు పెట్టించారని ఆరోపించారు. ప్రస్తుతం ఏపీ సీఐడీ విచారణలో అందుకు తగ్గట్లే చిట్ అక్రమాలు జరిగినట్లు ఇప్పుడు తేలుతోందన్నారు. మార్గదర్శిని రామోజీ తన ఇష్టమొచ్చినట్లు నడిపిస్తూ డిపాజిటర్ల సొమ్మును సొంత వ్యాపారాలకు వినియోగిస్తున్నారని ఉండవల్లి ఆరోపించారు. చిట్ ఫండ్ వ్యాపారం చేసేవారు వేరే వ్యాపారాలు చేయకూడదని ఉండవల్లి స్పష్టం చేశారు. బ్రహ్మయ్య అండ్ కంపెనీకి చెందిన సీఏను అరెస్ట్ చేస్తే. అది అందరు సీఏలపై దాడి ఎలా అవుతుందని ప్రశ్నించారు. తప్పు ఎవరు చేసినా తప్పేనన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని ఉండవల్లి స్పష్టం చేశారు. రామోజీ అయినా ఇంకెవరైనా చట్టం ముందు అంతా సమానమేనన్నారు. సాక్షాత్తూ వెంకటేశ్వరస్వామికే రూ.10 కోట్లు ఫైన్ వేశారని వెంకటేశ్వరస్వామి కంటే కూడా అతీతుడిననీ రామోజీ అనుకుంటారని కానీ, విజయ్ మాల్యా, రామోజీ రావు ఈ ఇద్దరూ చేసింది ఒక్కటే అని ఉండవల్లి వ్యాఖ్యానించారు. సెక్షన్ 477 - ఏ ప్రకారం అకౌంట్స్ తారుమారు చేస్తే శిక్ష తప్పదని స్పష్టం చేశారు. రామోజీరావుకు పారదర్శకత ఉంటే.. డిపాజిటర్ల పేర్లు విడుదల చేయాలని ఉండవల్లి డిమాండ్ చేశారు. అవినీతిని ప్రశ్నిస్తే.. రామోజీరావు పత్రికాస్వేచ్ఛపై దాడి అని చెప్పుకుంటారని ఉండవల్లి ఎద్దేవా చేశారు. మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయన్న ఆరోపణలపై ఏపీ సీఐడీ కేసులు నమోదు చేసింది. ఇండివిడ్యువల్ గ్రూపులకు సంబంధించిన ఫారం 21ను మార్గదర్శి చిట్స్ సమర్పించలేదని, బ్యాలెన్స్‌షీట్లను తెలియజేసే పత్రాలను కూడా మార్గదర్శి అందజేయలేదని అధికారులు తెలిపారు. మూడు నెలలుగా మార్గదర్శికి చెందిన 444 గ్రూపులకు సంబంధించి కార్యకలాపాలను నిలిపివేశారని తెలిపారు. డిసెంబర్ నుంచి ఈ ఫారం నింపి ఇవ్వలేదని సీఐడీ అధికారులు ఆరోపణలు చేస్తున్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ లో పాల్గోన్న ఎంపి

**కాకినాడ**

కాకినాడ నగర నియోజకవర్గంలో సోమవారం పలు ప్రాంతాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. 9వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంపర బాబి ఆధ్వర్యంలో జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఎంపీ వంగా గీత పాల్గొన్నారు . 9వ డివిజన్లో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కాకినాడ ఎంపీ వంగా గీత గృహసారథులకు సీఎం. జగన్ చిత్రంలో ఉన్న స్టిక్కర్లతో కూడిన బ్యాగులను అందజేశారు. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఆమె ఆవిష్కరించారు. ఆమె ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు.గృహ సారథులు, కన్వీనర్లు ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందినవా - లేవా పూర్తిస్థాయిలో తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందచేయడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వం మరోసారి అధికారంలోనికి రావాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ మేయర్, కాకినాడ నగర వైకాపా అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## నూతన సచివాలయంలో ప్రత్యేక పూజలు

**కాకినాడ**

కాకినాడ రూరల్ మండలం వాకల పూడి గ్రామంలో నూతనంగా సచివాలయం నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా డి.ఎల్.డి.ఓ నారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పాల్గొన్నారు. నూతన సచివాలయాన్ని ప్రారంభించిన కన్నబాబు సచివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.ఓ శ్రీనివాస్, జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, ఎం.పి.పి పద్మజ బాబ్జీ, వై.సి.పి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం, కాకినాడ కోరమాండల్ సంయుక్తంగా నిర్మించిన మత్స్యకార సామాజిక వికాస భవనాన్ని కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ప్రారంభించారు. కోరమాండల్ ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్, కోరమాండల్ కాకినాడ హెడ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు గ్రామ పంచాయితీలకు రెండు ట్రాక్టర్లను కోరమాండల్ ప్రతినిదులు కన్నబాబు సమక్షంలో అందజేశారు. . అనంతరం కన్నబాబు మాట్లాడుతూ కోరమాండల్ ఆధ్వర్యంలో చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కోరమాండల్ ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ చుట్టూ ప్రక్కల ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎటువంటి కార్యక్రమాలు చేయడానికి ఎపుడు సిద్దంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి.ఓ. నారాయణమూర్తి, ఎం.డి.ఓ శ్రీనివాస్, జెడ్పీటీసీ రామకృష్ణ, ఎం.పి.పి పద్మజ బాబ్జీ, వై.సి.పి నాయకులు, మత్స్యకార నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఐదుగురు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

**హైదరాబాద్**

వరుస దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముఠాలో ఐదుగురు సభ్యులున్ఆరు. నిందితులనుంచి మూడు తుపాకులు, ఆరు బుల్లెట్లు, కత్తులు, రాడ్లు, దోపిడీకి ఉపయోగించే సామాగ్రి, 70 వేల నగదు, ఆరు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. పేరుమోసిన ఈ ముఠా వందకు పైగా దోపిడీలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నగర శివారు ప్రాంతాల్లో దోపిడీలు చేయడంలో ఈ ముఠా దిట్ట అని పోలీసులు అన్నారు..

## చంద్రబాబులో హాయాంలో 64 కంపెనీ విక్రయాలు జరిగాయి-మంత్రి అమర్

**విశాఖపట్నం**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవే టీకరణకు వైసీపీ వ్యతిరేకమని మంత్రి అమర్ మరోసారి స్పష్టం చేశారు. విశాఖ జిల్లా పెందుర్తి నియోజక వర్గం సింహాచలంలో పలు అభివృద్ధి పనుల కు శంకుస్థాపక చేశారు.ప్రైవేటీక రణకు వ్యతిరేకంగా మాట్లాడే వాళ్లే ఇప్పుడు బిడ్డులో పాల్గొంటున్నారంటే ప్రైవేటీకరణకు మద్దతు ఇస్తున్నట్లు కాదా అని మంత్రి నిలదీశారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో 64 కంపెనీల వరకు ప్రైవేట్ పరం చేసినప్పుడు ఎందుకు స్పందించలేనది ప్రశ్నించారు.హిందూస్థాన్ జింక్, బీహెచ్ పివి లాంటి ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు పరం చేసినప్పుడు ఎందుకు అడ్డుకోలేదని,చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు 1995 నుంచి 2004 మధ్యలో 64 కంపెనీలు విక్రయించారని అన్నారు.

## మొగిలయ్యకు నిమ్స్ లో చికిత్స

బలగం మొగిలయ్యకు నిమ్స్ లో చికిత్స కొనసాగుతోంది. ఆయనకు ఛాతి నొప్పి రావడంతో ముందుగా వరంగల్ ఆసుపత్రికి తరలించిన వైద్యులు తాజాగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే మొగిలయ్య దీర్ఘకాలికంగా డయాబెటీస్, బీపీ సమస్యలతో బాధపడుతున్నారు. గత ఏడాది ఆయనకు రెండు కిడ్నీలు చెడిపోవడంతో అప్పటి నుంచి డయాలసిస్ తోనే నడిపిస్తున్నారు . ప్రస్తుతం మొగిలయ్యకు అన్ని పరీక్షలు చేసిన తర్వాత గుండె సమస్య లేదని నిమ్స్ వైద్యులు నిర్ధారించారు. డయాలిసిస్ కొనసాగిస్తూనే చికిత్స అందిస్తున్నారు.

# చేరికలపై తెలంగాణ బీజేపీ ఫోకస్.. ఢిల్లీకి బండి

**హైదరాబాద్ :**

ఇతర పార్టీల నుంచి చేరికలపై తెలంగాణ బీజేపీ దృష్టి సారించింది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. హైకమాండ్ పిలుపుతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు హుటాహుటిన హస్తినకు పయనమయ్యారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిణామాలపై ఢిల్లీ పెద్దలకు నివేదక ఇవ్వనున్నారు. అలాగే బీఆర్ఎస్నుంచి సస్పెండ్ అయిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరిక అంశంపై ఢిల్లీ పెద్దలతో బండి చర్చించే అవకాశం ఉంది. మరోవైపు హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు.ఇటీవల బీఆర్ఎస్ నుంచి సస్పెండ్కు గురైన జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను బీజేపీలోకి తీసుకువచ్చేందుకు ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఇదే విషయంపై తెలంగాణ బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ఢిల్లీకి వెళ్లారు. బీజేపీలో ఇరువురి నేతల చేరికపై పార్టీ పెద్దలతో చర్చించే అవకాశం ఉంది. అంతేకాకుండా రాష్ట్రంలో తాజా పరిస్థితులపై బీజేపీ హైకమాండ్ ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉంది. జూపల్లి, పొంగులేటిని పార్టీలో చేర్చుకోవడం ఎంతో ప్రయోజకరమని, అంతే కాకుండా ఇతర అసంతృప్తి నేతలు కూడా చేరే అవకాశం ఉందని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో జూపల్లి, పొంగులేటి చేరికలను కమలం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

# ఎక్సైజ్ మంత్రి ఇలాఖలో విచ్చలవిడిగా రాజ్యమేలుతున్న కల్తీకల్లు

## కల్తి కల్లు మృతి ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యమే- బండి సంజయ్

**మహబూబ్ నగర్ :**



మహబూబ్ నగర్ జిల్లాలో కల్తీ కల్లువల్ల ఒకరు చనిపోవడంతోపాటు పలువురు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్లాడుతుండటం సహించరాని నేరం ?బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. ఇది ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యమే నని పేర్కొన్నారు.ఎక్సైజ్ శాఖ మంత్రి ఇలాఖలో విచ్చలవిడిగా కల్తీకల్లు రాజ్యమేలు తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.తక్షణమే బాధ్యులను అరెస్ట్ చేసి జైలుకు పంపాల్సిందే ? బండి సంజయ్ డిమాండ్ చేసారు.కల్తీకల్లు మాఫియాపై ఉక్కుపాదం మోపని పక్షంలో బీజేపీ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో జరుగుతున్న ఆత్మీయ సమావేశాల్లో బీఆర్ఎస్ నేతల నిర్లక్ష్యంవల్ల బాణాసంచా నిప్పు రవ్వలు ఇంటిపై పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంపట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధితులందరికీ తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందించాలని, మృతుల, క్షతగాత్రుల కుటుంబాలను అన్ని విధాలా సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ నేతల ఆనందం కోసం సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడతారా? తక్షణమే బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని,బండి సంజయ్ డిమాండ్ చేసారు.

# సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారు

**హైదరాబాద్**



టీఎస్పీఎస్సీ లో లీక్ అయినవి 15 పేపర్లు, రద్దు అయినవి 6 పరీక్షలు, రోడ్డున పడ్డది 10లక్షల మంది నిరుద్యోగులు. 'కీలక నిందితులు' అని తేల్చింది ఇద్దరిని మాత్రమే. ఇదీ చిన్న దొర ఆధ్వర్యంలో నడిచిన సిట్ రిపోర్టుని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల అన్నారు. గతంలో డ్రగ్స్ కేసు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసులాగే ప్రశ్నాపత్రాల కుంభకోణాన్ని సిట్ నీరుగార్చే ప్రయత్నం చేస్తోంది.ఒక్క పేపర్ లీక్ అయితే బయటికి పొక్కే విషయం, 15 పేపర్లు లీక్ అయ్యేదాకా బయటకు రాలేదంటే ఇందులో ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేదంటారా? సర్వర్ నుంచి పేపర్స్ లీక్ అయ్యాయంటే ముఖ్యమైన మంత్రి కేటీఆర్ ప్రమేయం లేదంటారా? ఇంత జరిగినా బోర్డును ప్రక్షాళన చేయలేదంటే ఇంకా కొలువులు అమ్ముకునే ఉద్దేశం మీకుందా? మీరు నిర్దోషులైతే సీబీఐ దర్యాప్తుకు ఎందుకు భయపడుతున్నట్లు? నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారా? కొలువులు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నా సిగ్గురాని ఈ ప్రభుత్వానికి నిరుద్యోగుల గోస పట్టదు. నిరుద్యోగుల కోసమే టీ సేవ్ ఏర్పడింది. నిరుద్యోగులకు న్యాయం జరిగే దాకా పార్టీలకు అతీతంగా టీ సేవ్ ఇ పోరాడుతుంది. ఇందులో నిరుద్యోగులు, విద్యార్థులు సైతం భాగస్వాములై ఈ నెల 17న ఇందిరాపార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షకు పెద్ద ఎత్తున తరలివచ్చి, ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టాలని మనవిని అన్నారు.

# పుణె నుంచి దొంగల ముఠా

**హైదరాబాద్ :**

సైబరాబాద్ కమిషనరేట్ పోలీసులు దొంగల ముఠాను ముందుగానే పసిగట్టి నేరాలను అదుపు చేయగలిగారు. పుణెకు చెందిన ఐదుగురు అంతరాష్ట్ర దొంగల ముఠా నగరానికి వచ్చినట్లుగా సైబరాబాద్ పోలీసులు తెలిపారు. నగరంలోని బంగారు దుకాణాలను టార్గెట్ గా చేసుకుని వీరు చోరికి పాల్పడేందుకు వచ్చారని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. దీనికి సంబంధించి స్టీఫెన్ రవీంద్ర, పోలీసు ఉన్నతాధికారులు కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పుణె నుంచి వచ్చిన దొంగలను పట్టుకున్నామని చెప్పారు. వారిని మీడియా ఎదుట నిలబెట్టారు.పుణె నుండి రైలు మార్గంలో వీరు హైదరాబాద్ కు వచ్చి నగరంలోని జీడిమెట్ల ప్రాంతంలో ఉంటున్నట్లుగా పోలీసులు చెప్పారు. లాడ్జ్ లలో షెల్టర్ తీసుకుంటే పోలీసులకు అనుమానం వస్తుందనే ఉద్దేశంతో జీడిమెట్లలోని ఒక నిర్మాణంలో ఉన్న భవనంలో షెల్టర్ తీసుకున్నారని అన్నారు. వీరు కొన్నాళ్ల క్రితం సంగారెడ్డిలోని గుమ్మడిదల గ్రామంలో ఒక టాటా ఏస్ వాహనాన్ని చోరీ చేశారని చెప్పారు. చోరీకి పాల్పడ్డ తరువాత ఈ టాటా ఏస్ వాహనంలో పారిపోయేందుకు ప్లాన్ చేసుకున్నారని చెప్పారు. మహారాష్ట్రలో చోరీకి పాల్పడిన బంగారాన్ని సైబరాబాద్ లో విక్రయించి లక్ష రూపాయలు పొందారని వివరించారు. దొంగతనాలు చేయడం కోసం నిందితులు తమ వద్ద ప్రత్యేక పనిముట్లను తీసుకువచ్చారని పోలీసులు చెప్పారు. ప్రత్యేకంగా వంచిన, ఓవైపు పదునుగా ఉన్న ఐరన్ రాడ్ లు, తల్వార్లు, టోపీలు, తుపాకులు, స్క్రూడ్రైవర్లు, పట్టుకార్లు తదితర సామగ్రిని వీరు వెంట ఉంచుకున్నారని వివరించారు. కొన్ని బంగారు దుకాణాలలో చోరీ చేసేందుకు వీరు రెక్కీ కూడా నిర్వహించారని అన్నారు. "మాకు పక్క సమాచారం వచ్చింది. నిందితులు ఉన్న ప్రదేశంలో పోలీసులు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ అయిదుగురు నిందితులు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్. ఈ ముఠాపై మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో మొత్తం 175 కేసులు నమోదయ్యాయి. ఈ కరుడు గట్టిన ముఠాను అరెస్ట్ చెయ్యడంతో నగరంలో సెన్సేషనల్ కేసులు నమోదు కాకుండా అరికట్టగలిగాం. ఈ అయిదుగురు నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం. నిందితుల వద్ద నుండి మూడు కంట్రీ మేడ్ తుపాకులు, ఆరు రౌండ్ల బుల్లెట్లు, నగదు, ఐరన్ రాడ్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశాం" అని పోలీసులు తెలిపారు.

# నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి


**జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,అధికారులు దగ్గరుండి పనులు పరిశీలించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశించారు..బుధవారం పట్టణంలో వ్యవసాయ మార్కెట్ బిట్ బజార్ లో 2 ఎకరాలలో రూ. 4.5 కోట్ల తో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కోసమే సమీకృత మార్కెట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు..పెరుగుతున్న జానాభా అవసరాల కోసం 2 ఎకరాలలో మార్కెట్ నిర్మాణం పనులు చేపట్టినట్లు,అలాగేచల్గల్ మార్కెట్ అభివృద్ధికి 8 కోట్ల నిదులు కేటాయించారని తెలిపారు.వాలంతరీ క్షేత్రం నుండి 10 ఎకరాల స్థలం చల్ గల్ మార్కెట్ కి కేటాయించి,లక్ష చదరపు అడుగులతో షెడ్ల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు.. పట్టణంలో ప్రజల సౌకర్యార్థం పాత బస్ స్టాండ్ రైతు బజార్,టవర్ మార్కెట్,అంగడి బజార్ మార్కెట్,బీట్ బజార్ మార్కెట్ ల అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు.రైతు బజార్ లో హోల్ సేల్ మార్కెట్ కు డిమాండ్ పెరిగిందని ఇతర జిల్లాల నుండి వ్యాపారుల తాకిడి ఎక్కువైందన్నారు..బీఫ్ మార్కెట్ కోసం అదనంగా వేరే స్థలం కేటాయింపు చేయటం జరిగిందన్నారు.అసత్య ప్రచారాలు నమ్మవద్దు..జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే కోరారు..ఈ కార్యక్రమంలో కమిషనర్ డా.నరేష్, స్థానిక కౌన్సిలర్ సమిండ్ల వాణి శ్రీనివాస్,డీఈ రాజేశ్వర్, షకిల్,చిక్కుల భూమయ్య,జుంబార్తీ శంకర్,ఖలీమ్,మల్లేశం,,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరపాలి

**అమలాపురం**



ప్రీతి రెసిడెన్సి లో జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పలివెల రాజు ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధానకార్యదర్శి జంగా రాజేంద్రకుమార్ అధ్యక్షతన జరిగింది .ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఒ జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జి కావూరి మధుసూదనరావు,బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా పిలుపుమేరకు ఈనెల 14 నుండి మే 5వ తేదీ వరకు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించుట గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14వ తారీఖున జిల్లా కేంద్రం అమలాపురం గడియారం స్థంభం సెంటర్,రూరల్ మండలంలో చిందాడగరువులో నివాళులు అర్పించి,వృద్ధులకు సహాయం చేయటం జరుగుతుంది అన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మే 5 వరకు జయంతి కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటీజన్స్ ను ఘనంగా సన్మానించడం,పేదలు,వృద్ధులకు దుస్తులు,ఇతర సహాయం అందించటం, అంబేద్కర్ ఆశయాలు స్పూర్తితో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నతీరు పరిశీలించడంవంటి కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా ప్రజాక్షేత్రమంలో,కేంద్రప్రభుత్వం పధకాలు తీసుకెళ్లాలని అన్నారు.మే 4వ తేదీన అమలాపురంలో అంబేద్కర్ జయంతి ముగింపు సభకు రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో అమలాపురం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ అయ్యల భాస్కరరావు(భాషా), బీజేపీ జాతీయ మండలి సభ్యులు కొల్లి సూర్యారావు,రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షురాలు ఆకుమర్తి బేబిరాణి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు దాకే వెంకటరావు,అంబాజీపేట మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కోట బాలకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోకరకొండ గంగన్నస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు భోగ మారుతీ మృతి

**జగిత్యాల**

జగిత్యాల సీనియర్ పాత్రికేయులు భోగ మారుతీ అనారోగ్యంతో మంగళవారం రాత్రి కన్నుమూశారు. బుధవారం కొడిమ్యాల మండల కేంద్రంలో బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, తోటి పాత్రికేయుల అశ్రునయనాల మధ్య మారుతీ అంత్యక్రియలు జరిగాయి.మారుతీ ఆంధ్రజ్యోతి దినపత్రిక జగిత్యాల ఆర్సీ ఇంచార్జీగా కొన్నేళ్లపాటు పనిచేశారు. ఆంధ్రప్రభ, చురకలు తదితర దినపత్రికల్లో చాలకాలం పాత్రికేయునిగా పనిచేశారు. పత్రికల్లో తనదైనా శైలిలో వార్త కథనాలు రాసి సమాజంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపిన గొప్ప వ్యక్తి మారుతీ అని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి కొనియాడారు.మారుతీ మృతి పట్ల సంతాపం తెలుపుతూనే ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నిరంతరం ప్రజా సమస్యల పట్ల తన కలం ద్వారా పోరాటం చేశాడని అటువంటి మారుతీ మృతి చెందడం జగిత్యాల పాత్రికేయులకు తీరనిలోటని జగిత్యాల పాత్రికేయులు సంతాపం తెలిపారు.మంచి మిత్రున్ని కోల్పోయామని జగిత్యాల పాత్రికేయులు అలిశెట్టి మదన్ మోహన్, తిరునగరి శ్రీనివాస్, ఎన్. జైపాల్,, ధ్యావర సంజీవ రాజు, గుర్రం చంద్రశేఖర్, కళాశ్రీ గుండేటి రాజు, ఆముద లింగారెడ్డి, కాంతారావు,మాకు రాజలింగం,చింత రోజా, శ్రీనివాస్,మానే రవిందర్,కొంకటి మహేంద్ర నాథ్, తదితరులు సంతాపం తెలిపారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

**ఎమ్మిగనూరు**

ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న ప్రవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా 2023 విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే అక్రమ అడ్మిషన్లతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలుపుదొపిడి చేస్తున్నారని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాహశీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర, తాలూకా సహాయ కార్యదర్శి ఖాదర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య, నారాయణ,భాష్యం, మాచని సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్, గుడ్ షెఫర్డ్,గుడ్ బేస్, లాంటి ప్రైవేట్ కార్పెట్ విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా అక్షరాలపై లక్షలు వ్యాపారం చేస్తున్నారని వారు తెలిపారు. 2023 విద్యాసంస్థలం ప్రారంభం కాకముందే మా స్కూల్లో అడ్మిషన్లు క్లోజ్ అని చెప్పుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అక్రమ అడ్మిషన్ల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ఇందుకు సంబంధించిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం నిబంధనల పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలపై చర్యలు తీసుకోలేకపోగా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే ముడుపులకు అమ్ముడు పోతున్నారని, పైగా మాచాని సోమప్ప స్కూల్లో ఒక కులానికి మొదట ప్రాధాన్యత ఇచ్చి అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కాబట్టి తక్షణమే అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్లో అడ్మిషన్లను నిలుపుదల చేసి, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు

# శ్రీనివాస సేతు పనుల పురోగతిపై ఈవో సమీక్ష

**తిరుపతి,**



తిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాస సేతు ప్రాజెక్టు పనుల పురోగతిపై టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి బుధవారం టీటీడీ పరిపాలన భవనంలోని తమ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మే 31 నాటికి ప్రాజెక్టు మొత్తం పనులు పూర్తి చేసి జూన్ 15వ తేదీ నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కోరారు. రోడ్ల మధ్యలో మీడియన్స్ అభివృద్ధి కోసం అవసరమైన స్థలాన్ని వెంటనే కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద గ్రిడ్డర్స్ పనులను త్వరగా చేపట్టాలని కోరారు. ప్రస్తుతం పూర్తయిన 92 శాతం పనుల పురోగతిని వచ్చే బోర్డు సమావేశంలో తెలిపేందుకు వీలుగా సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్షలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.హరిత, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎఫ్ఏసిఎఓ బాలాజీ, కార్పొరేషన్ ఎస్ఇ మోహన్, ఈఈ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మకూరులో నందమూరి రామకృష్ణ

**పామర్రు**

నిమ్మకూరు చేరుకున్న నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని, ముందుగా తన తల్లిదండ్రులకు పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత తన తండ్రి హయంలో నిర్మాణం చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించారు, అనంతరం గ్రామంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమాన్ని పరిశీలించారు. నారా చంద్రబాబు నాయుడు రు నిమ్మకూరు గ్రామస్తులతో ముఖాముఖి వేదికను పరిశీలించారు. తరువాత తండ్రి ఇంట్లో కాసేపు గడిపారు.

# సెబ్ పోలీసులపై నాటుసారా విక్రేతల దాడులు

**పత్తికొండ**

నాటు సారా స్థావరాల తనిఖీకి వెళ్లిన స్పెషల్ టీం, ఎస్సై, సిబ్బందిపై నాటు సారా తయారీదారులు మూకుమ్మడి దాడికి దిగారు. ఆ గ్రామంలో విచ్చలవిడిగా నాటుసారా తయారీ, అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారంతో.విజయవాడ నుంచి వచ్చిన సెబ్ అధికారుల బృందం బుధవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో సోదాలు చేసేందుకు వెళ్లింది. వారిని కొందరు నాటుసారా విక్రేతలు తనిఖీలను అడ్డుకున్నారు. సిబ్బందిని మూకుమ్మడి దాడి దిగి బూతులు తిడుతూ తనిఖీలకు రావద్దని గ్రామం నుంచి వెళ్లిపోవాలని గొడవ చేశారు. ఈ క్రమంలో పరస్పరం వాగ్వాదం చోటుచేసుకుని తమపై దాడులకు తెగబడ్డారని సెబ్ అధికారులు స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. దాడి చేశారన్న అనుమానం ఉన్న కొందరిని పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్కు తరలించినట్లు సీఐ మురళీమోహన్ తెలిపారు

# వైకాపా, జనసేన కార్యకర్త ఘర్షణ

**కాకినాడ**

సామర్లకోట మండలం పి.వేమవరం సచ్చివాలయంలో వైసీపీ - జనసేన కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. గ్రామంలో చేపల చెరువుకు సంబంధించి స్పందనలో ఇచ్చిన ఫిర్యాదుపై విచారించేందుకు అధికారులు వచ్చారు. విచారణ జరుగుతున్న సమయంలో అధికార పార్టీకి చెందిన ఇతరులు రావడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఘటనలో పంచాయతీ కార్యాలయంలోని ఫర్నిచర్ అంతా చెల్లాచెదురైంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు పోలీసుల రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు..

# జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం

**పత్తికొండ**

పత్తికొండ పట్టణంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పత్తికొండ పట్టణంలో గల కళ్ళు పెంట వీధిలో ఇంటింటికి ఎమ్మెల్యే జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వ్యక్తిగతంగా అడిగి తెలుసుకుని ప్రతి ఇంటికి జగనన్న స్టిక్కర్లు మొబైల్స్ స్టిక్కర్లు అంటించి కేంద్ర కార్యాలయానికి ప్రజలతో ఫోన్ చేయించడం జరిగింది. పత్తికొండ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నారాయణ దాస్ పత్తికొండ మాజీ సర్పంచ్ సోమశేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవదానం పత్తికొండ మండల వైసిపి కన్వీనర్ నాగరాజు, ఎస్టీ నాయకులు కృష్ణానాయక్, మైనార్టీ నాయకులు, షాది ఖానా అధ్యక్షులు, పత్తికొండ గ్రామ పంచాయతీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
















Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950